వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 9, జనవరి 2024 16 పేజీలు

# జాతరకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలి

16లో...

- ఇసుక లారీలను ఆపండి
- ముందస్తుగా భక్తులు వస్తున్నందున ఇబ్బందులు కలుగకుండా చూడాలి
- ప్రమాదాలు జరగకుండా పోలీసులు నివారణ చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క ఆదేశం




మేడారం, ప్రభాతవార్త : మహాజాతర సందర్భంగా వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేసిన క్రమంలో అధి కారులు కూడా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో ముందస్తు మొక్కులు చెల్లిస్తూ లక్షలాది మంది భక్తులు తరలి

# ఉన్నట్టా.. లేనట్టా



- లోక్‌సభ ఎన్నికల లోపే వాటిని అమలు చేసే యోచన
- ఆ తర్వాత పంచాయతీ ఎలక్షన్లకు వెళ్లే ఆలోచన..
- ఈనెల 31తో ముగియనున్న సర్పంచ్‌ల పదవీ కాలం
- పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కరువు
- ఎన్నికల నిర్వహణకు ఈసీ రెడీ.. సిద్ధంగా లేని సర్కారు
- ఆరు గ్యారంటీలపై ఫోకస్ చేసిన ప్రభుత్వం

వివరాలు 2లో..



## లోకసభ ఎన్నికల తర్వాతే..

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు, లోక్‌సభ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వ హించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో పంచాయతీ ఎన్ని కలకు పోతే నెల రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదు. ఈ విష యంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది. అలాగే ఈ సారి రాష్ట్రంలో ఎక్కవ లోక్‌సభ సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఈ లోపే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అదే ఊపుతో పంచాయతీ

2లో..

ప్రభాతవార్త, వరంగల్ : రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనిపించడం లేదు. గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ఈ నెల 31తో ముగియనుంది. మరో 21 రోజుల్లో ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియనుండడంతో ఈలోపు ఎన్నికల నిర్వహణ సాధ్యమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నిలక నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించపోవడంతో క్షేత్రస్థాయిలోనూ కసరత్తు మందుకు సాగడం లేదు, ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఆదేశాలు జారీ చేసినా నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

### గ్రామాల్లో కోలాహలం

జనవరి 31తో పంచాయతీ పాలన ముగుస్తుడడంతో త్వరలో తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారని ఆశావహులు ఎదురు చూస్తు న్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో కోలాహలం ఉండబోతుంది. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో మాదిరిగానే మూడు దఫాలుగా నిర్వహించ నున్నారు. వరంగల్ జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు, 2816 వార్డులకు ఎన్నికలు జరుగు నున్నాయి.

### కాంగ్రెస్ జోరు..

ఇటీవల జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని మూడు అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసి జోరుమీద ఉంది. 2018 ఎన్నికల్లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజ వర్గాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఈ ఎనికల్లో ఘోర పరా జయం పాలైంది. మంచి ఊపుమీద ఉన్న కాంగ్రెస్ ఈసారి పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి సత్తచాటాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కొన్న తాజా మాజీ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద సంకట్టాన్ని

# కూరగాయల ధరలు... కుత కుత



- సీజన్‌లోనూ తగ్గని వైనం వ్యాపారులకే లాభాలు
- రైతులకు గిట్టుబాటు కరువు

2లో..

పరకాల-ప్రభాతవార్త కూరగాయల ధరలు కుతకుతలాడు తున్నాయి. సీజన్‌లోనూ తగ్గని ధరలతో వినియోగ దారులు విలవిల్లా డుతున్నారు. అమాంతం పెరిగిన ధరలతో తల్లడిల్లు తున్నారు. మార్కెట్‌లో ఏది కొనాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. చలికాలం వచ్చిందంటే సాధా రణంగా కూరగాయల ధరలు పడి పోతాయి. కూరగాయల,

వివరాలు 2లో..

# దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను... తనిఖీచేసిన కలెక్టర్

16 పేజీలో



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఆరు గ్యారంటీల కార్యక్రమానికి ప్రజలు చేసుకున్న దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సోమవారం తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాల కార్యక్రమం డిసెంబరు 28నుంచి జనవరి 6వరకు నిర్వహించిన దరఖాస్తుల వివరాలను అభ్యర్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకోసం దరఖాస్తు చేసుకున్న

# మిర్చి ధరలు సగానికి తగ్గింపు...

- ఆందోళనకు దిగిన రైతులు
- ధరలు పెంచాలని డిమాండ్

ప్రభాతవార్త, వరంగల్ : వరంగల్ ఏనుమాములు మార్కెట్‌లో రైతులు ఆందోళనకు దిగారు. ప్రస్తుతం మిర్చి సీజన్ కావడంతో సోమవారం మార్కెట్‌కు భారీగా మిర్చి వచ్చింది. దీంతో మార్కెట్ వ్యాపారులంతా కుమ్మకై కనీసం మద్దతు ధర కూడా చెల్లించకుండా సిండికేట్ అయ్యారు. దీంతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆందోళనకు దిగారు. మార్కెట్లో వ్యాపారులంతా ఒక్కటై తమకు



2లో..

# ఉన్నట్టా.. లేనట్టా..?

## మొదటి పేజీ తరువాయి

సత్తచాటాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవాన్ని ఎదు ర్కొన్న తాజా మాజీ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద సంకట్టాన్ని తెచ్చిపెట్ట బోతు న్నాయి.

**లోకసభ ఎన్నికల తర్వాతే..**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు, లోక్‌సభ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వ హించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలుస్తోంది. ఈ సమయంలో పంచా యతీ ఎన్నికలకు పోతే నెల రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. దీంతో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు సాధ్యం కాదు. ఈ విష యంలో ప్రభు త్వం ఆచి తూచి అడుగులు వేస్తుంది. అలాగే ఈ సారి రాష్ట్రంలో ఎక్కవ లోక్‌సభ సీట్లు సాధించా లన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం..ఈ లోపే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని భావి స్తుంది. ఈ క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అదే ఊపుతో పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉందని తెలుస్తోంది.

**ఎలాంటి ఆదేశాలు రాలేదు : కల్పన, పంచాయతీ అధికారి**

జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్లపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని జిల్లా పంచాయతీ అధికారి కల్పన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**మండలాల వారీగా గ్రామ పంచాయతీల వివరాలు**

| మండలం | జీపీ | వార్డులు |
|---|---|---|
| వర్ధన్నపేట | 18 | 170 |
| సంగెం | 33 | 286 |
| రాయపర్తి | 39 | 336 |
| పర్వతగిరి | 33 | 288 |
| చెన్నారావుపేట | 30 | 258 |
| దుగ్గొండి | 34 | 282 |
| గీసుగొండ | 21 | 188 |
| ఖానాపూర్ | 20 | 178 |
| నల్లబెల్లి | 29 | 252 |
| నర్సంపేట | 27 | 238 |
| నెక్కొండ | 39 | 340 |
| మొత్తం | 323 | 2,816 |

# రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించిన అర్జీదారులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై సమగ్ర సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీదారులు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించారు. తహసీల్దార్ చాంబర్‌లో మహిళలు బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని అర్జీదారులు తహసీల్దార్ తీరుపై మండిపడ్డారు. మంత్రి కెటిఆర్ పంపిణీ చేసిన మరుసటి రోజు నుండి డబుల్ బెడ్‌రూం ఇండ్లు అనర్హులకు కేటాయించారని ఆందోళనలు నిర్వహిస్తున్న ఎందుకు స్పందించడంలేదని పలువురు అర్జీదారులు తహసీల్దార్‌ను నిలదీశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో తనకేమి సంబంధం లేదు అంతా తహసీల్దార్‌కే తెలుసని సర్పంచ్ చెబుతున్నారని అర్హులకు మీరే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, భూములు ఉన్నవారికి ఇండ్లు కేటాయించారని అధికారులు తమ వెంబడి వస్తే అనర్హులు ఎవ్వరో నిరూపిస్తామని పలువురు అర్జీదారులు తహసీల్దార్ ఎదుట వాపోయారు. ఇండ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. ఇల్లు ఇపిస్తానని చెప్పి ఒక వ్యక్తి తన వద్ద లక్ష రూపాయలు తీసుకున్నారని మహిళ తహసీల్దార్ సమక్షంలో బహటంగా ఆరోపించారు. బీసీ కాలనీలో పంపిణీ చేసిన ఇండ్లు పోను, పంపిణీ చేయాల్సిన 38 ఇండ్లు నాల్గు రోజుల్లో అర్హులకు కేటాయిస్తామని తహసీల్దార్ వివరించగా పంపిణీ చేసిన మొత్తం డబుల్ బెడ్‌రూం ఇండ్లపై రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి వెళ్లేది లేదని తహసీల్దార్ చాంబర్‌లో అర్జీదారులు భీష్మించి బైఠాయించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. దాదాపు ఆరు గంటల పాటు ఆందోళన కొనసాగించారు. రీ సర్వేపై ఉన్నతాధికారులు హామి ఇచ్చే వరకు అందోళన విరమించేది లేదని అర్జీదారులు తేల్చిచేప్పారు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్య తీవ్రతను తహసీల్దార్ ఫోన్ ద్వారా ఆర్డీవో దృష్టికి



తీసుకేళ్లారు కార్యక్రమంలో బీఎల్‌టీయు జిల్లా అధ్యక్షులు ముద్రకోళ్ల అంజనేయులుతో పాటు పలువురు అర్జీదారులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో పంపిణీ జరిగిన డబుల్ బెడ్‌రూం ఇండ్లపై 15 రోజుల్లో సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయనున్నట్లు తహసీల్దార్ లగిశెట్టి భూపతి అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ అవకతవకలపై రీ సర్వే చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ దారులు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించగా, స్పందిచిన తహసీల్దార్ ఆర్డీవోతో మాట్లాడి 15 రోజుల్లో సర్వే న్యాయం చేస్తానని అర్జీదారులకు హామి ఇచ్చారు. దీంతో శాంతించిన అర్జీదారులు ఆందోళనను విరమించారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీపై సమగ్ర విచారణ జరపాలి

## ప్రభుత్వ విప్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలో పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్లపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల అవకతవకలపై ముందుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేయగా, అదే వినతిపత్రాన్ని డబుల్ ఇండ్లపై విచారణ కోరుతూ ప్రభుత్వ విప్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు హమీద్ తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు



అందించాలనే లక్ష్యం స్థానిక ప్రజాప్రతినిధుల పైరవీలు, ప్రభుత్వ ఉద్యోగుల పక్షపాత దోరణి మూలంగా నిజమైన నిరాశ్రయులకు అన్యాయం జరిగిందని వినతిపత్రంలో వివరించారు. ఎన్నికల ముందు ఏలాంటి విచారణ జరుపకుండా హడవిడిగా అనర్హులకు డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని, కేటా యించిన అనర్హులకు తొలగించి పంపకానికి మిగిలిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి విచారణ జరిపి అర్హులకు అందించేలా చర్యలు తీసుకో వాలని కోరారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో జరిగిన అవి నీతి అక్రమాలపై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపి నిజమైన అర్హులకు న్యాయం చేయా ల్సిందిగా కలెక్టర్‌కు సమర్పించిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ విచారణకు అదేశించనున్నట్లు పేర్కొన్నట్లు హమీద్ ఈ సందర్భంగా తెలిపారు.

# కోవిడ్‌పై ఆరోగ్య జాగ్రత్తలు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 1 ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ ఓసిపి 3 కృషి భవన్ ఉద్యోగులకు కోవిడ్‌పై ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. కోవిడ్ రాకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం, సాధారణ వ్యాయామం, పని ప్రదేశంలో పని చేసేటప్పుడు శానిటైజర్ తీసుకెళ్లాలని, ఏవైనా లక్షణాలు ఉంటే పరీక్షకు వెళ్లాలని, కోవిడ్ వచ్చినట్లయితే టూత్ బ్రష్‌ను ఉపయోగించవద్దని, కోవిడ్ సమయంలో ఉప్పు నీరు, అవిరితో సరైన మౌఇత్ వాష్ అవసరమని, మాస్క్ ఉపయోగించడం ద్వారా మిమ్మల్ని కోవిడ్ నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఏవైనా ఇబ్బందులువ వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్, సురేందర్, సంక్షేమాధికారి షిఫ్ట్ ఇన్‌ఛార్జి రాజన్న, ఓసిపి 3 ఉద్యోగులున్నారు

# కూరగాయల ధరలు కుతకుత

## మొదటి పేజీ తరువాయి



కూరగాయల, ఆకుకూరల పంటలను పండించిన రైతులు ధరలు లభించ కపోవడంతో పంటలను కోయకుండానే ధరలు లేక పొలంలోనే విడిచి పెడతారు. ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.వేసవి నెలలో మాదిరిగానే జనవరి నెలలోనూ కూరగాయల ధరలు కుతకుత లాడు తున్నాయి.దీంతో సామాన్యులు కొనలేని పరిస్థితి దాపురించింది. మార్కెట్‌లో ధరున్నా పండించిన అన్నదాతకు మాత్రం గిట్టుబాటుకాక తల్లడిల్లు తున్నారు.స్థానికంగా పండించిన పంటలతో పాటు పక్క జిల్లాల నుంచి విరివిగా సరఫరా అవుతున్న ధరలు మాత్రం దిగిరాకపోవడంతో వినియోగ దారులు మాత్రం బెంబేలు పడుతున్నారు.ఇటీవల కురిసిన వరుస వర్షాలతో ఈ ప్రాంతంలో పండించిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీనికితోడు చీడపీడలు వ్యాపించి దిగుబడులపై ప్రభావం ఏర్పడింది. కూరగాయలు పండించే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం లేక పోవడంతో ప్రతి ఏడాది నష్టాలను ఎదుర్కొంటున్నారు.ఫలితంగా కూర గాయల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.జనవరి నెల చివరి వరకు రైతులు కూరగాయలను విత్తుకునేందుకు అవకాశం ఉన్నందున ప్రభుత్వం రాయితీపై కూరగాయల విత్తనాలను అందిస్తే స్థానికంగా పంటలు పండించేందుకు రైతులకు అవకాశం ఉంటుంది.స్థానికంగా పండించిన పంటలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తే కూరగాయల ధరలు కట్టడి చేయవచ్చని వ్యా పారులు, వినియోగదారులు అంటున్నారు.పరకాల పట్టణంలో ఆది వారం జరిగిన వారాంతపు సంతలో కూరగాయల ధరలు భగ్గు మన్నాయి.సామాన్యులు పాలుపోక తక్కువ ధర లభించిన వాటిని కొనుగోలు చేయాల్సి వచ్చింది.మొన్నటి వరకు భగ్గుమన్న టమాట అమాంతం పడిపోగా బీరకాయ, మెంతికూరలు కిలో వందకు దాటాయి.

# గురుకులాల ధరఖాస్తుల గడువు పెంపు

*మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వ ఎస్.సి, ఎస్టి, బిసి, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశానికై 2024-25 విద్యా సంవత్సరానికి ధరఖాస్తు గడువు ఈ నెల 20వరకు పొడిగించడం జరిగింది. అర్హత గల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మిర్చి ధరలు సగానికి తగ్గింపు

## మొదటి పేజీ తరువాయి

వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లో రైతులు ఆందోళనకు దిగారు. ప్రస్తుతం మిర్చి సీజన్ కావడంతో సోమవారం మార్కెట్‌కు భారీగా మిర్చి వచ్చింది. దీంతో మార్కెట్ వ్యాపారులంతా కుమ్మకై కనీసం మద్దతు ధర కూడా చెల్లించకుండా సిండికేట్ అయ్యారు. దీంతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆందోళనకు దిగారు. మార్కెట్లో వ్యాపారులంతా ఒక్కటై తమకు నష్టం చేస్తున్నారని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. మిర్చి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అక్కడి నుంచి మార్కెట్ ప్రధానగేటు వద్దకు వెళ్లి రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. మార్కెట్ అధికారుల సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితి అదుపులోకి తీసుకున్నారు.

# అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

*మంథని - ప్రబాతవార్త*

అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు ప్రతిభ కనభర్చారు. . ఆదివారం హన్మకొండ జిల్లా పం ˇకాల లోని మయూరి గార్డెన్‌లో నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే పోటీల్లో జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు కుమతి విభాగంలో అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు, ,వెండి, కాంస్య పథకాలను సాధించారు. పథకాలుసాధించిన వారిలో ఎండి తైబా,కొండ అశ్విన్‌బాబు, బండారి మణికంఠ, కే. వర్షిత్, బి. అనిశ్వర్, బి. అక్షయ్ కీర్తన్, అట్టెం రాఘవ, అట్టెం రక్షిత్రానాలు పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను జపాన్ షిటోరియా కరాటే రాష్ట్ర అధ్యక్షుడు కాయ్ రెఫరి కమీషన్ చైర్మన్ పి.పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇప ్వ శ్రీనివాస్, శిక్షకులు కావేటి సమ్మయ్య, రాజిరెడ్డి,ఆర్గనైజర్ మాడ సంపత్, మెట్టు హాసిని వారిని అభినందించారు.



## మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మంత్రాల కవిత

మాద్గులపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):



మాద్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలుగా మంత్రాల కవితను నియమించడం జరిగిందని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాదవి తెలిపారు. సోమవారం ఈ మేరకు మంత్రాల కవితకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంత్రాల కవిత మాట్లాడుతూ తనపై నమ్మకతో మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తన నియామకానికి సహకరించిన డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ పుల్లెంల సైదులుతో పాటు నాయకులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, వెంకటరెడ్డి మంత్రాల పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ మార్చాలని వినతి

నడిగూడెం, జనవరి 8 (ప్రభాతవార్త

మండలంలోని కాగిత రామచంద్రాపురం, రత్నవరం గ్రామాల్లో 11 కెవి విద్యుత్ లైన్ నివాస గృహాల మీదుగా ఏర్పాటు చేసినందున లైన్‌ను మార్చాలని కోరుతూ మునగాల ఎడిఇ, స్థానిక ఎఇకి తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. టిడిపి నాయకులు గుండు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు ఎస్‌కె జహీర్, పిచ్చయ్య, జహీర్ అలీ, సైదులు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈదురుగాలులు, వర్షాలు వచ్చిన సమయాల్లో విద్యుత్ తీగలు ఒకదానికొకటి రాసుకుని మంటలు వస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. పలు సందర్భాల్లో తీగలు తెగిపడినట్లు పేర్కొన్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదన్నారు. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నందున లైన్‌లు మార్చి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

మర్రిగూడ, జనవరి 8 (ప్రభాతవార్త

ప్రజాపాలన హామీల అమలు కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు చేపట్టడం అభినందించగ్గ విషయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని ఆయన కోరారు.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

– గైర్హాజరైన ప్రజాప్రతినిధులు

హాలియా, ప్రభాతవార్త. జనవరి 8:

అనుముల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముగ్గురు సర్పంచ్‌లు మాత్రమే హాజరు కావడంతో మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. వచ్చిన అధికారులు తూ..తూ.. మంత్రంగా ప్రగతి నివేదికలు చదివి ఇనిపించారు. సమస్యలు చర్చకు రాకుండానే గంటలోనే సమావేశా న్ని ముగించారు. సమావేశంలో ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య మాట్లాడుతూ గత 10రోజులుగా పంగవానికుంట గ్రామంలో మీషన్ భగీరథ పథకం కింద రక్షిత మంచినీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ అధికార పంకజ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ మంచినీరు అందించడానికి ఏర్పాటు చేసిన మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని రమ్మతులు చేయించడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని తెలిపారు. అనంతరం సభలో ఎంపీపీ సుమతిపురుషోత్తం మాట్లాడుతూ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు




సహాయ సహకారాలు అందిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో బాలునాయక్, పంచాయతీ రాజ్ ఏఈ సాయి, సీడీపీవో పద్మావతి, ఏపీఎం కళావతి, అర్‌డబ్ల్యుఎస్ ఏఈనరేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి వినోద్‌కుమార్‌పై ఆరోపణలు అవాస్తవం

-సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వురధర్‌రెడ్డి

వేములపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):




తెలంగాణ ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్‌పై కొంతమంది సోషల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేయడాన్ని వేములపల్లి మండలం సల్కునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వురధర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం సల్కునూర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు వినోద్‌కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆయనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. పని కట్టుకుని సోషల్ మీడియాలో బోయినపల్లి వినోద్‌కుమార్ తన అన్న కూతురికి విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇప్పించుకుని ఇంట్లో ఉంచి జీతం ఇపి స్తున్నారని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అనానరు. వాస్తవానికి బోయినపల్లి వినోద్‌కుమార్‌కి అన్నలే లేరని, వీరి దగ్గర బంధువులలో ఎవరు లేరని బిజెపి, కాంగ్రెస నాయకులు సత్యాలు తెలుసుకోకుండా ఇకనైనా జ్ఞానం అనేది లేకుండా అసత్య ప్రచారంచేయడం ఆపాలన్నారు. ఎవడో తెలివి తక్కువ వ్యక్తికి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును పోటీ పడి పదేపదే వైరల్ చేయడం కాంగ్రెస్, బిజెపి నాయకుల దిగ జారుడు తనానికి నిదర్శనమని ధ్వజ మెత్తారు. నిరాండ బరుడు, పేదల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న వినోద్ కుమార్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు చెప్పారు. ఇలాంటి దుష్ప్రచారం చేయడంతో సూర్యుడి మీద ఉమ్మేసినట్లే

## తోపుచర్ల ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

మాద్గులపల్లి, జనవరి 8 (ప్రభాతవార్త):

మండలంలోని తోపుచర్ల గ్రామంలో సోమవారం అయోధ్య రామమందిరం అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ నెల 22వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలకు గ్రామస్తులు పూజలు చేసిన అనంతరం డీజే పాటలతో భక్తి పరవశంతో ఊరేగింపుగా ఇంటింటికి పంపిణీ చేశారు. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని ఆరోజు అందరి ఇండ్లలో దీపాలు వెలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గడ్డం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డా.ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, మేడారపు పద్మవిద్యాసాగర్, గమిని నిరంజన్, వేముల లక్ష్మణ్, ఎరెడ్ల



జానకిరెడ్డి, అంజిరెడ్డి, సతీష్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస, వందనపు జయలక్ష్మి, రాంమూర్తి, మారం నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, మారం రజని, శ్రీనివాస్, మారం కవిత నగేష్, మారం సుష్మ రమేష్, ఉగ్గం రామకృష్ణ, సతీష్‌యాదవ్, ఎరెడ్ల రాంరెడ్డి, పల్లె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ నాయకులను కలిసిన జలందర్‌రెడ్డి

చిట్యాల, జనవరి 08,(ప్రభాతవార్త):



పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు గోధుమగడ్డ జలందర్‌రెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.

# గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి

మర్రిగూడ, జనవరి 8 (ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని గొల్ల, కురుమల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల కార్పోరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, వల్లంల సంతోష్ యాదవ్‌లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పథకాన్ని కొనసాగించాలని కోరుతూ గొల్ల, కురుమల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల్లో సుమారుగా 80 వేల మంది గొర్రెల పంపిణీ పథకం కింద రూ. 43750 డిడిలు చెల్లించారన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గొల్ల, కురుమలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 7850 మంది గొల్ల, కురుమలు డిడిల రూపంలో రూ. 34,34,37,500 కలెక్టర్ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. అర్హులందరికీ గొర్రెల యూనిట్లు ఇవ్వాలని సంఘం తరవున విన్నవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన అయోధ్య యాదవ్, మారగోని రామన్న, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

మునగాల, జనవరి 8 (ప్రభాతవార్త



మునగాల మండల కేంద్రానికి చెందిన కైరోజు కరుణాకర్ డిసెంబర్ 31వ తేదీన ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన చిన్ననాటి స్నేహితులు 1990–95 బ్యాచ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సోమవారం సేకరించిన రూ. 10 వేల నగదును మృతుని తల్లికి అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో స్నేహితులు బంగారపు శ్రీనివాస్, జిల్లా వెంకన్న, దోమ సైదులు, అంజి, అమరగాని సుమన్, వీరబోయిన శ్రీను, సురేష్, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల కంప్యూటరీకరణను వేగవతం చేయాలి

**-మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్**




**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**
ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు, యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, యంపిఓ రామిరెడ్డి ఉపేంద్రయ్యలు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి, అంకుషాపూర్, కాటారం, విలాసాగర్ గ్రామాల్లోని డాటా ఎంట్రీ సెంటర్‌లు, మీసేవా సెంటర్‌లు, సిఎస్‌సి సెంటర్‌లు అలాగే కాటారంలోని యంపిడిఓ కార్యాలయం, ఏపీ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనం తరం వారు మాట్లాడారు. నిర్దేశిత గడువులోగా దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని డాటా ఎంట్రా ఆపరేటర్‌లకు సూచించారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తు ఫారంను సరి చూసుకొని ఆన్‌లైన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో వారి తో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

# మల్లన్న దేవుని ఆశీష్షులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-మద్రిపెల్లి మల్లన్న దేవున్ని దర్శించుకున్న ఎంపిపి**



**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**
మల్లన్న దేవుని ఆశీష్షులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. సోమవారం కాటారం మండలంలోని మద్రిపెల్లి గ్రామంలో మల్లన్న దేవుని పట్నాలు, బోనాల జాతరలో ఎంపిపి పంతకాని సమ్మయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో హాజరై మల్లన్న దేవున్ని దర్శించుకున్నారు. అనాధిగా వస్తున్న జాతరకు ప్రజలు, భక్తులు సుదూర ప్రాంతాల నుండి రావడం జరుగుతుందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ స్వామివారికి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో యంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు, యంపిటీసీ మహేష్ రవీందర్ రావు, గద్దం కొమురయ్య, జాడీ రమేష్, జాడీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లిఖార్జున స్వామి బోనాల జాతర

**-స్వామివారిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, భక్తులు**



**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మద్రిపల్లి గ్రామంలో సోమవారం మల్లిఖార్జున స్వామి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికత శోభను సతంరి ంచుకుంది. భక్తులు స్వామి వారికి పట్నాలు, బోనాలు, నైవేద్యాలు సమర్పించుకొని వారి మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో లక్ష్మీదేవర వద్ద శివసత్తుల పూనకాలతో లక్ష్మీదేవరను దర్శించుకొని టెంకాయలు కొట్టారు. అనాధిగ వస్తున్న జాతరకు స్వామివారిని దర్శించుకునేందుకు తండోప తండాలుగా వేలసంఖ్యలో భక్తులు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం వేళల్లో ఆలయ ప్రాంగణం చుట్టూర మహిళలు బోనం ఎత్తుకొని ప్రదర్శనలు చేశారు. ఆలయ ప్రాంగణం చుట్టూరా చిరు దుకాణాలు కిటకిటలాడాయి.

## ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

**కాళేశ్వరం, జనవరి 8, ప్రభాతవార్త**
కాళేశ్వరంలో శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్రం నుండి వచ్చిన అక్షింతలను సోమవారం ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం అయోధ్య రామమందిరం గురించి వివరిస్తూ 22న పూజాకార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నాగుల సంతోష్, పిట్టల చిన్న, పంతంగి సతీష్, కావేరి రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.



## మద్రిపల్లి మల్లన్నను దర్శించుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు




**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**
మండలంలోని మద్రిపల్లి మల్లన్న బోనాల జాతర సందర్భంగా మల్లన్న దేవున్ని కాటారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న మేటుకొలుపు పట్నం మొదలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, గడవేన దేవేందర్, శశి, జాడీ రాజేష్, మేడిపల్లి కిరణ్‌తో పాటు పాల్గొన్నారు.




## ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**మహాముత్తారం, జనవరి 8, ప్రభాతవార్త**



మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన బోయిని మల్లేష్‌కి రూ.2,50,000ల ఎల్ఓసి సిని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంజూరు చేయించి అందజేపించారు. బోయిని మల్లేష్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి తెలువ వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2లక్షల 50వేల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి శ్రీధర్‌బాబు ఆనుపత్రి సహాయకులు సోమవారం వారికి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా అండగా నిలిచినా మంత్రి శ్రీధర్‌బాబుకు మల్లేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత**



**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**
కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల అసైన్డ్ భూములలో అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత అన్నారు. సోమవారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, తాసీల్దార్ నాగరాజు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్యలతో కలిసి విచారణ చేపట్టారు. ప్రజావాణీలో వచ్చిన దరఖాస్తులోని అభియోగంపై విచారణ చేపట్టి అక్రమ కట్టడాలను నిలుపుదలను చేయించి, మళ్లీ నిర్మా ణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసీల్దార్, యంపిడిఓ, యంపిఓ, పంచాయతీ కార్యదర్శిని డిపిఓ ఆదేశించారు.

## అయ్యప్ప ఆలయంలో కొనసాగుతున్న సామూహిక భిక్షలు

**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్ర ంలోని శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారణ స్వాము ల సామూహిక భిక్షలు కొనసా గుతున్నాయి. సోమవారం స్వాములకు తోడె శ్రవణ్ రెడ్డి స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి భోజనాన్ని వడ్డించారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప దీక్షపరులకు అన్నదానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప మాలధరణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను దూషిస్తే కఠిన చర్యలు తప్పవు

**-సిడిపిఓ భాగ్యలక్ష్మి**

**పరకాల, జనవరి 8, ప్రభాతవార్త**

తల్లిదండ్రులను దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వృద్దులను తల్లిదండ్రులను చేరదీసి ఆదరించాలని పరకాల సిడిపిఓ భాగ్యలక్ష్మి అన్నారు. పరకాల వయోవృద్దుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో సోమవారం ఎల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సిడిపిఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్దుల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిని సద్వినియోగపర్చుకోవాలని సీడీపీవో అన్నారు. అనంతరం సంస్థ అధ్యక్షులు రేపాల నరసింహరాములు మాట్లాడుతూ సమాజములో వయోవృద్దులు కుటుంబ పరంగా సమాజపరంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని అధిగమించి సుఖ జీవనం గడపాలంటే చట్టాలను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఆస్పత్రిలో బస్సుల్లో రైళ్లలో బ్యాంకుల్లో ఎక్కడైనా వృద్దులను గుర్తించి వారిని సముచితంగా గౌరవించాలన్నారు. వయోవృద్దులకు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాల యెడల మొదట యువకులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అనంతరం పరకాల వయోవృద్దుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేపాల నరసింహరాములు, ఉపాధ్యక్షులుగా గుర్రం సదానందం, పోరాండ్ల కైలాసం, అలీమున్నీసా, ప్రధాన కార్యదర్శిగా కోడెపాక సమ్మయ్య సహాయ కార్యదర్శులు బాణాల మొగిలి, జంగేటి సారంగపాణి, కే. మహేందర్‌రెడ్డి, కోశాధికారి ఎల్ల సుధాకర్, ప్రచార కార్యదర్శి సుంకరి రామన్న, కార్యవర్గ సభ్యులుగా రాఘవరెడ్డి, ఎం.సంపత్, సాంబయ్య, బి.సారయ్యలను ఎన్నుకున్నారు. సలహాదారులుగా చదుపట్ల జంగారెడ్డి, ఏరుకొండ రామదాసు, భూషి ప్రభాకర్‌రెడ్డి, దేవుని చంద్రయ్య, ఎస్ శ్రీనివాసచారిలు ఎన్నికయ్యారు.



## కేయూ నూతన హాస్టల్ సంచాలకులుగా ఆచార్య శ్రీనివాసరవు



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 8 ప్రభాతవార్త :**
కేయూ వసతిగృహ నూతన సంచాలకులుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ ఆచార్యులు ఆచార్యపి. శ్రీనివాసరావును ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య శ్రీనివాసరావు ప్రస్తుత సంచాలకులు ఆచార్య వై.వెంకయ్య నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య పి.శ్రీనివాసరావును అభినందించారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలో 9మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 8 ప్రభాతవార్త :**
కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 9మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్ జిల్లాలో ఒకరు, ఖమ్మం జిల్లాలో ఇద్దరు, వరంగల్ జిల్లాలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమల దేవి తెలిపారు.

## బారులు తీరిన పత్తి ట్రాక్టర్లు

**-మిల్లుల్లో కొనసాగుతున్న కొనుగోళ్లు**



**ప్రభాతవార్త-పరకాల:**
మండలంలోని కామారెడ్డిపల్లి శివారులోని హనుమాన్ స్పిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆధ్వర్యంలో ఇక్కడ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.పరకాల మార్కెట్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి.సోమవారం మిల్లుకు పెద్ద ఎత్తునపత్తి తరలివచ్చింది.మిల్లు ఎదుల పత్తి ట్రాక్టర్లు బారులు తీరాయి.అతే వరుస జాతీయ రహదారిపై కూడా కనిపించింది.పరకాల, నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండలాల నుంచి రైతులు పత్తిని ఇక్కడికి తీసుకువచ్చారు.ఈసారి వర్షాలు అధికమై పత్తి దిగుబడిపై కొరత ప్రభావం చూపింది.తేమశాతం ఆధారంగా పత్తి ధరను నిర్ణయిస్తున్నారు.8 శాతం లోపు తేమ ఉన్న పత్తికి క్వింటాల్ రూ.6,500, 10 శాతం లోపు తేమ ఉన్న పత్తికి క్వింటాల్ రూ.6,300, 11 శాతం లోపు ఉంటే రూ.6,200, 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేస్తున్నారు.అయితే 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేసి నిల్వ చేస్తే తక్కువ తేమ శాతం ఉన్న పత్తి కూడా పాడయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు.సోమవారం 50 ట్రాక్టర్ల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిసింది.మిగిలిన ట్రాక్టర్లు మిల్లు ముందు బారులు తీరాయి.పత్తిని తెచ్చిన ట్రాక్టర్లకు టోకెన్లు కేటాయించి వరుస క్రమంలో పత్తిని కొనుగోలు చేస్తున్నారు.మిల్లు వద్ద ట్రాక్టర్లు ఉంచిన రైతులు రాత్రివేళ అక్కడే పడిగాపులు కాస్తున్నారు.

## ఆ స్మశాన వాటికలో దుర్గంధం!

**-కమిషనర్‌కు స్థానికుల ఫిర్యాదు**



**పరకాల, జనవరి 8, ప్రభాతవార్త**
పరకాల పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో గల స్మశాన వాటిక నుంచి దుర్గంధం వస్తోందని స్థానికులు సోమవారం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామికి ఫిర్యాదు చేశారు.ఆ వైకుంఠ రథాన్ని నడిపే డ్రైవర్ ఇల్లు చెంతనే ఉందని,అక్కడే స్మశాన పేటికలు,ఇతరత్రా వస్తు సామాగ్రి నిల్వ ఉంటాయని పేర్కొన్నారు.అలాగే ఆ స్మశాన వాటికలో నెత్తుటి మరకలు పేరుకుపోయి నిలువ ఉంటాయని తెలిపారు.దీంతో దుర్గంధం వ్యాపించి దోమలు ఈగలు సంచరిస్తూ వ్యాధులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఆ స్మశాన వాటికను పరిశీలించి చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏకెల్లి కుమారస్వామి, మడికొండ రవీందర్, మడికొండ జయరాజ్, బొచ్చు అశోక్, ఒంటేరు ప్రభాకర్, మడికొండ చంగల్, బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు సదానందం, బొచ్చు రవి, ఒంటేరు మంజుల లక్ష్మణ్, జీవన్ రాజయ్య, మడికొండ సుధాకర్, లంకదాసరి భాస్కర్,పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**తొర్రూరు,జనవరి 08,ప్రభాతవార్త,** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వికసిత భారత్ తెలంగాణ జోనల్ డాక్టర్ పూర్ణిమా పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత భారత్ సంకల్ప యాత్ర సోమవారం తొర్రూరు మండలంలోని హరిపిరాల దుబ్బ తండాకు విచ్చేసిన సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారితో దరఖాస్తు చేయించడం జరిగింది.కేంద్రం అమలు చేస్తున్న గరీబ్ కళ్యాణ్ అన్న యోజన,ప్రధానమంత్రి సురక్షా యోజన,జీవన జ్యోతి భీమా యోజన,కిసాన్ క్రెడిట్ కార్డు,కిసాన్ సమ్మాన్ యోజన,ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ,ముద్రా యోజన ద్వారా రుణాలు,విశ్వ కర్మ యోజన,స్కిల్ ఇండియా,డిజిటల్ ఇండియా వంటి,పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల డిపార్ట్మెంట్స్ అధికా రులను,నోడల్ అధికారి మధు,డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ మురళీ ధర్,స్థానిక సర్పంచ్ కుమార్ నాయక్,వైద్య శాఖ సిబ్బంది బీజేపీ శ్రేణులు పూసాల శ్రీమాన్,పల్లె కుమార్,పైండ్ల రాజేష్,కొండ యాకన్న, జలగం రవి,నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్,శ్రీనాథ్ పాల్గొన్నారు.




## వైద్య ఆరోగ్యశాఖమంత్రి రాజనర్సింహకు సన్మానం



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 8 ప్రభాతవార్త :**
వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు పుష్పగుచ్ఛము, శాలువాతో కేయూ ఫార్మసీ ఆచార్యులు ఆచార్యగాదె సమ్మయ్య ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రొ. సమ్మయ్య మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహను కేయూలోని ఫార్మసీ కళాశాలలో సన్మానం కొరకు ఆహ్వానించారు. మంత్రి రాజనర్సింహ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకోసం, భారత రాజ్యాంగ పరిరక్షణకోసం కృషిచేస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మనీష్, దేవరశెట్టి రజిత పాల్గొన్నారు.

## మహిళ హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 8 ప్రభాతవార్త :**
ఈనెల 10నుంచి 14వ తేదీ మధ్య తమిళనాడు సేలంలోని పెరియారు యూనివర్శిటీలో జరుగు హ్యాండ్‌బాల్ (మహిళ) టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అభినందించారు.

## పీజీ పరీక్ష కేంద్రాలను తనిఖీచేసిన కేయూ వీసీ

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 8 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలోని పీజీ కళాశాలలో మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయంలోని పలు విభాగాలను వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ సందర్శించి పరీక్షా తీరుతెన్నులు తెలుసుకున్నారు. ఆచార్య రమేష్ వెంట క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి ఆచార్య ఎస్.జ్యోతి ఉన్నారు.



# లక్ష్మీదేవిపేటలో బ్రాండిషాపుతో బాధలు

**ఓ ప్రక్క వెటర్నరీ ఆసుపత్రి**
**మహిళలు, విద్యార్థులకు ఇబ్బందులు**
**మరోచోటికి మార్చాలని గ్రామస్తుల నిరసన**
**మహిళలు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు**
**వార్డు సభ్యులు పొన్నం గౌడ్, మాజీ సర్పంచ్ గాజర్ల సరోజన, పీఏసిఎస్ డైరెక్టర్ అంతటి మొగిలి**



**ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామంలో వినాయక బ్రాండి షాపుతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న చోటి నుండి మరో చోటికి బ్రాండి షాపును తరలించాలని వార్డు సభ్యులు పెరుమండ్ల పున్నం గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ అంతటి మొగిలి, మాజీ సర్పంచ్ గాజర్ల సరోజనల ఆధ్వర్యంలో గ్రామస్థులు సోమవారం సాయంత్రం బ్రాండి షాపు ముందు నిరసన వ్యక్తం చేశారు. సాయంత్రం 4 నుండి రాత్రి 7 గంటల వరకు ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశంలో బ్రాండీ షాపుతో మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు అవస్థల పాలవుతున్నారు. బ్రాండీషాపు ప్రక్కనే పశువుల ఆసుపత్రి, ఉండటం, ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉండటం, వచ్చిపోయే మహిళలు, ప్రక్కనే కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా ఈ చోట బ్రాండీ షాపు ఏర్పాటు చేయవద్దని అధికారులను కోరగా నెలరోజుల తరువాత తొలగిస్తామని అన్నారని వ్యాపారి కట్కం సతీష్‌తో పాటు ప్రజలు తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద బ్రాండీ షాపును ఏర్పాటు చేయడంతో వచ్చిపోయే మహిళలకు ఇబ్బందికరంగా మారింది. బ్రాండీ షాపును మరోచోటికి మార్చాలని గ్రామస్థులు అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇదే రోడ్డుకు బ్రాండీ షాపును ఏర్పాటు చేయడంతో రోడ్డుపైనే వాహనాలు నిలుపడం, చుట్టు ప్రక్కల కుటుంబాలు, మహిళలు ఇబ్బంది పడ్డారు. ఈ సంవత్సరం వారు ఆ చోట బ్రాండీ షాపు ఏర్పాటు చేయవద్దని అనడంతో గ్రామంలోని మేన్ రోడ్డుకు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేయగా అక్కడి ప్రజలు అడ్డుకోవడంతో బ్రాండీ షాపును ప్రస్తుత ప్రదేశానికి తరలించారు. తిరిగి ఇదే ప్రదేశంలో ఏర్పాటు చేయడానికి బ్రాండీ షాపు నిర్వాహకులు సిద్ధం అవుతుండగా ఈ వీధికి చెందిన ప్రజలు అప్పుడే అడ్డుకున్నారు. అయినప్పటికీ బ్రాండీ షాపు ఏర్పాటు చేశారని, రోడ్డుపైనే వాహనాలు నిలుపడం, రోడ్డు ప్రక్కనే బహిరంగంగా త్రాగడం, వచ్చి పోయే వారు ఇదేంటని అడిగితే త్రాగిన మైకంలో వారి ఇష్టమున్నట్లు మాట్లాడటం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. విధిలేని పరిస్తితిలో ములుగు జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధి కారులు స్పందించి వెంటనే బ్రాండీ షాపును జనావాసాల నుండి మరో చోటికి తరలిం చాలని, లేనట్లయితే ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మడిపోజు సాంబయ్య, టి. రమేష్, నాగరాజు, సంతోష్, శిరీషా, దేవెందర్, వెంకట్రాం, జి. రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**అవసరమైతే షాపును షిఫ్టు చేస్తాం...**

భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్
ములుగు ఎక్సైజ్ సిఐకి విచారణ నిమిత్తం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ తెలిపారు. లక్ష్మీదేవిపేటలో బ్రాండీ షాపు విషయంపై ఆయనను ప్రభాతవార్త విలేకరి ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్నట్లు విచారణలో తేలితే దుకాణాన్ని షిఫ్టు చేస్తామని ఆయన తెలిపారు.

# ఇసుక లారీలను నియంత్రించాలి

**మేడారం భక్కులకు ఇబ్బంది కలిగించరాదు**
**జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**



**ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :**
అధిక లోడుతో వచ్చే ఇసుక లారీలను నియంత్రించాలని పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డా. దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. గత కొన్నేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏటూరు నాగారం, వెంకటాపురం, కన్నాయిగూడెం గోదావరి పరిసర ప్రాంతాల నుండి ఇసుక క్వారీల నుండి ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక లారీలు నిబంధనల మేరకు నడుపకపోవడం, ప్రధానంగా ఓవర్ లోడ్ తో రోడ్డుపై వెళ్లడంతో రోడ్డు మొత్తంగా గాడాలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. అలాగే మేడారం జాతరకు సమ్మక్క సారలమ్మల దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు దర్శనానికి వస్తుండటంతో, దీనిని దృష్టిలో ఉంచుకొని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె పేర్కొన్నారు.

## బాధితులకు అండగా డా.పోరిక రవీందర్

**కుమార్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం**



**ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్న డా. పోరిక రవీందర్ పలువురు బాధితులకు అండగా నిలబడుతున్నారు. ములుగు మండలంలోని ఎంతో మంది వివిధ రకాలుగా ఇబ్బందులు పడుతున్న వారికి ఆయన చేయూతనందిస్తున్నారు. అందులో భాగంగానే ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లను కోల్పోయి, ఆరెపల్లి సమీపంలోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న భారత జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా.పోరిక రవీందర్ కుమార్ కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డా. రవీందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ ప్రమాదం జరిగి కాళ్లు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. నిరుపేద కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి అండగా ఉండాలని డా. రవీందర్ పలువురిని కోరారు.

## జిల్లా ఎస్పీని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**శాంతి భద్రతల పరిరక్షణలో సహకారం అందిస్తాం**
**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి**

**ములుగు, జనవరి 8, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా ఎస్పీగా శబారీష్ బాధ్యతలు చేపట్టగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సత్కరించి, భద్రాచలం సీతారాముల ఫొటోను, ప్రసాదం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన ఎస్పీ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సూరపనేని వెంకట సురేష్, ములుగు మండల బిజెపి అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## సావిత్రిబాయి పూలే ఉత్తమ

**ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన విజయలక్ష్మీ**
**మంత్రి సీతక్క చేతుల మీదుగా సన్మానం**



**వెంకటాపూర్, జనవరి 8, ప్రభాతవార్త :**
తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193 వ జయంతిని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలంలోని ఎంపీయుపీఎస్ రామంజపూర్‌లో హిందీ పండిట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం. జయలక్ష్మి సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైంది. ఎంపికైనా ఉపాధ్యాయురాలును పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పూలమాల వేసి, శాలువా కప్పి, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. కాగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జయలక్ష్మిని పీఆర్టీయి టిఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్యలు అభినందించారు.

## రామప్పను సందర్శించిన నెదర్లాండ్ దేశస్తులు



**వెంకటాపూర్, జనవరి 8, ప్రభాతవార్త :**
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని నెదర్లాండ్ దేశస్తులు సోమవారం సందర్శించారు. నెదర్లాండ్ దేశానికి చెందిన ఎరిక్ డీ ప్రైజ్, శాంతి డీ ప్రైజ్, వాన్ నెక్, పీటర్ డీ ప్రైజ్, లై డీ ప్రైజ్, స్మ్యూర్మన్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మూల విరాట్ శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం గైడ్ గోరంట్ల విజయ్ వారికి రామప్ప దేవాలయం ప్రాశస్త్యం గురించి వారికి వివరించారు. దేవాలయంలోని అద్భుత శిల్ప కళా సంపదను వారి కెమెరాల్లో బందించుకున్నారు.

## రామప్పను సందర్శించిన మాజీ మంత్రి

**వెంకటాపూర్, జనవరి 8, ప్రభాతవార్త :**
ప్రపంచ ప్రసిద్ధి గాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సోమవారం దర్శించుకున్నారు. దర్శనం కోసం వచ్చిన ఆయనను ఆలయ పూజారులు సాదరంగా ఆహ్వానించి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు అందజేశారు.



# గిరిజనుల వినతులను సత్వరమే పరిష్కరించాలి: పీవో



**ఏటూర్‌నాగారం, జనవరి 08,ప్రభాతవార్త:** గిరిజనుల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని ఐటిడిఏ పీవో అంకిత్ (ఐఎఎస్) సంబంధిత సెక్టార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏటూర్‌నాగారం ఐటిడిఏలో ప్రజావాణి గిరిజ దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనుల నుండి పలు సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పీవో స్వీకిరంచారు.ములుగు జిల్లా, వాజేడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన పూనం సరస్వతి శ్రీరామ్ నగర్ హాస్టల్లో ఏదైనా వర్కర్ పోస్టును ఇప్పించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ములుగు జిల్లా, ఏటూర్‌నాగారం మండలం, చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ టీచర్ పెడరేషన్ మైపతి సంతోష్ గిరిజన గురుకులంలో అక్రమంగా నియమించబడిన నాన్ టీచింగ్ ల్యాబ్ అటెండర్, జూనియర్ అసిస్టెంట్ డీఈఓ లాంటి ఉద్యోగాలను ఎలాంటి నియామక నోటిఫికేషన్లు లేకుండా నియమించబడ్డారని, అట్టి వారిని తొలగించి అర్హులకు ఇప్పించుటకు దరఖాస్తు చేశారని పీవో తెలిపారు. ఏ జెన్సీ గురుకులాల్లో ఐదవ ప్రవేశ సీట్లు 100 శాతం ఏజెన్సీ విద్యార్థులకే చెందే విధంగా జీవో మంజూరుకై ఆదివాసీ టీచర్ పెడరేషన్ మైపతి సంతోష్ దరఖాస్తు చేశారని తెలిపారు. ములుగు జిల్లా, ఏటూర్‌నాగారం మండలం, చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ టీచర్ పెడరేషన్ మైపతి సంతోష్ ఆర్‌సివో ఆఫీస్‌ను ఐటిడిఏ ఏటూర్‌నాగారానికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మెమోరాండం అందజేసినట్లు తెలిపారు. వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురం మండలం, మంగళవారిపేట గ్రామ పంచాయతీలో గ్రావెల్స్ రోడ్డు మంజూరు చే యడం గురించి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా గోవిందరావుపేట గ్రామానిక చెందిన పీరీల శ్రీను తండ్రి ధర్మయ్య ట్రెకార్ లోను ఇప్పించాలని, ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం, ఐలాపూర్ గ్రామానికి చెందిన అలం నగేష్ తండ్రి పడగయ్య సిఆర్‌టిపిడిగా రెన్యువల్ చేయడం గురించి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశాల గ్రామానికి చెందన మంకిడి ముత్తయ్య కొడిశాల గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ మ్యాన్‌ఆ పని ఇప్పించుటకై దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా మరియు ములుగు రాయనిగూడెం గ్రామానికి చెందిన బిజ్జ విద్యాసాగర్ తండ్రి నగేశ్వరరావు తన తండ్రి ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, ములుగు జిల్లా వాజేడు మండలం, జంగాలపల్లి గ్రామానికి చెందిన కుడుముల నరుసు తండ్రి పాపారావు స్టాఫ్ నర్సు పోస్టు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా మంగపేట మండలం, మల్లూరు గ్రామానికి చెందిన మరం గౌరయ్య పెద్ది సతీష్ మరియు సంకరి నర్స య్యలు ఆదివాసీలమైన వారి రెవెన్యూ మరియు ఆర్‌ఒఎఫ్‌ఆర్ భూములో లెవలింగన చేయుట గురించి దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు పొదం బాబు మేడారం సమ్మక్క సారలమ్మల జాతరలో ఎడ్ల బండ్ల దారుల మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆదివాసీ సంక్షేమ సాంస్కృతిక సంఘం వాసం కుమారస్వామి కమిటీ హాలుకు నర్సంపేటలో భూమి కేటాయించాలని కోరుతు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని పీవో అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపివో వసంతరావు మరియు వివిధ అ ధికారులు గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్నారు.

# గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



**తొర్రూరు,జనవరి 08,ప్రభాతవార్త,** గౌడ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా దీకొండ శ్రీనివాస్ గౌడ్ ఎన్నుకున్నట్లు తెలిపారు. సోమవారం డివిజన్ కేంద్రంలో గౌడ సహకార పరపతి సంఘం 19వ వార్షిక సమావేశం తాళ్ళపెల్లి హేమాద్రి గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు.సంఘ ప్రధాన కార్యదర్శిగా జలగం శ్రీనివాస్ గౌడ్,కోశాధికారిగా బాలగాని నరసయ్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడు శ్రీనిఆస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు బీసీ రుణాల్లో ప్రాధాన్యత కల్పించాలని,గౌడ కులస్తులకు ప్రత్యేక పథకాలు ప్రకటించాలన్నారు.వృద్ధులైన గీత కార్మికులకు ఐదు వేలు పెన్షన్ ఇవ్వాలని,ఈత,తాటి చెట్లు ఎక్కేందుకు ఉపమోగపడే యంత్ర పరికరాలను రాయితీపై గీత కార్మికులకు అందించాలని కోరారు.అందరి సహకారంతో సంఘ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.మెడిసిన్‌లో సీటు పొంది ప్రస్తుం జగిత్యాల మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువుతున్న సంఘ సభ్యులు గునిగంటి శ్రీనివాస్ చిన్న కూతురు సాయి శివానిని శాలువా మెమెంటోతో సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.నూతన కమిటీ నియామకానికి సహకరించిన పరపతి సంఘం ప్రతినిధులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాళ్ళ రమేష్ గౌడ్ మండల గోపా అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య గౌడ్ మాజీ ప్రధాన కార్యదర్శి కోయ్యడా కుమారస్వామి గౌడ నాయకులు రమేష్ గౌడ్ దేశగాని కుమార్ గౌడ్ కొండం జనార్ధన్ గౌడ్ నానం రత్నశేఖర్ గౌడ్ పులి ముత్తిలింగం గౌడ్ బండారి ఎల్లా గౌడ్ మోడం వెంకన్న గౌడ్ సోమ నరసయ్య గౌడ్ నగేష్ గౌడ్ నిమ్మల శేఖర్ గౌడ్ కుంభం మహేష్ గౌడ్ చీకటి రమేష్ గౌడ్ కోటగిరి కుమార్ గౌడ్ చీకటి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలి



***మునగాల, జనవరి 8 ప్రభాతవార్త***

ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండడంతో పాటు హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని అయోధ్య రామ మందిర నిర్మాణ కమిటీ మెంబర్, శ్రీ కోటిలింగ మహా శైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ స్వామి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇందిర అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం పాటుపడాలన్నారు. సామాజిక కార్యకర్త వేమూరి సత్య నారాయణ, రమాదేవి దంపతులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ దంపతులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సన్మానించారు. అన్యాక్రాంతం అయిన దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా చూడాలని వేమూరి సత్యనారాయణ కోరగా అన్యాక్రాంతమైన దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో న్యాయనిపుణులత రిటైర్డ్ జడ్జిలతో సీనియర్ న్యాయవాదులు 12 మందితో ఒక కమిటీ వేశామని త్వరలో తెలంగాణలో కూడా ఆజాద్ హింద్ బోర్డుతో ఒక కమిటీవేసి ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రికి వినతిపత్రాలు అందించి దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా కృషి చేస్తామన్నారు. మండల ప్రజల సుఖసంతోషాల కోసం త్వరలో ఆశ్రమంలో తన ఆశ్రమం నుండి వేదపండితులతో మహా మృత్యుంజయ హోమం నిర్వహిస్తామని తెలిపారు.




## కమలాపురం బిల్ట్ పునరుద్దరణకు సహకరించాలి. సీఎం

### అధికారులతో సీఎం సమావేశం పాల్గోన్న మంత్రులు సీతక్క, సురేఖ

### సీఎంతో ఐటీసి అధికారులతో చర్చలు



**మంగపేట జనవరి8, ప్రభాతవార్త**

ములుగు జిల్లా కమలాపురం బల్లార్‌పూర్ ఇండస్ట్రీయల్ (బిల్ట్) కంపెనీ పునరుద్దరణపై సీనియర్ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. బిల్ట్‌ను వెంటనే పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. కమలాపురం బిల్ట్‌లో వస్త్రాల తయారీకి ఉపయోగించే కలప గుజ్జు తయారవుతుందని, 2014లోనే బిల్ట్ మూతపడటం జరిగిందని దీనితో సుమారు 750కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయారని సీఎం రేవంత్ రెడ్డి దృషికి తీసుకెళ్ళారు. నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ప్రస్తుతం బిల్ట్ కంపెనీని ఆస్తులు ఫిన్‌క్వెస్ట్ ఫైనాన్సియల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధీనంలో ఉన్నాయని ఆకంపెనీ ఎండీ హార్థిక్ పటేల్ ఐటీసీ పేపర్ బోర్డు సీఇఓ వధిరాజ్ కులకర్ణితో పాటు సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సచివాలయంలో సమావేశమయ్యారు. బిల్ట్‌ను పునరుద్దరించాలనే ఆలోచనను వారితో పంచుకున్నారు. ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన చర్యలు, సాధ్యాసాద్యాలను చర్చించినట్లు సమాచారం. బిల్ట్‌ను తెరిపించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఫిన్‌క్వెస్ట్ బృంధాన్ని కోరడం జరిగిందని సమాచారం. బిల్ట్ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఐటీసీ కంపెనీ ఆసక్తి చూపుతుంది ఫిన్‌క్వెస్ట్ కంపినీ ఐటీసీతో చర్చలు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం వారిని కోరారు. బిల్ట్ మిల్లును పునరుద్దరించే ప్రక్రియలో ఐటీసీకీ అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో ఐటీసీ చేపట్టిన ప్రాజెక్టులను భవిష్యత్ విస్తీర్ణ కోసం ప్రణాళికలపై చర్చలు జరిగాయి. అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని సీఎం తెలిపారు.

## ఆలయ పున:నిర్మాణానికి విరాళం అందజేత

**కాటారం, జనవరి 8, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పున:నిర్మాణానికి రూ.21,016లను విరాళంగా గారెపల్లికి చెందిన సింగనవేణి మధునక్క-ఓదేలు దంపతులు, వారి కుమారుడు సాయితేజలు అందజేశారు. ఈసందర్భంగా ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొట్టె శంకరయ్య, గౌరోజు చిన్న రామన్న, చీమల రమేష్, జాడి శంకర్, సింగనవేణి సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ కమిటిలో అవకతవకలు

**-ఒకే యూనియన్ నుండి నలుగురికి అవకాశం**

**-239జీవోను గాలికొదిలేసిన అధికారులు**

**-వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరిలో అన్యాయం**

మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు కలెక్టర్‌ను కోరారు. సోమవారం సంబందిత వినతిపత్రాన్ని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరిలో అనేక అవక తవకలు జరిగాయని అనేకమంది వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అంతేగాకుండా



ఇండిపెండెంట్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు విషయంలో మొండిచేయి చూపారు. 2022-24 రెండు సంవత్సరాల కాలపరిమితి అక్రిడిటేషన్ కమిటీ నియామకంలో కూడా అవక తవకలు జరిగాయని ఒకే యూనియన్‌కు చెందిన నలుగురిని కమిటీలోకి తీసుకున్నారని వారు ఆరో పించారు. కమిటిలో ఉన్న వారికి సంబం దించిన మీడియాకు సంబందం లేని వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారికే కార్డులు మంజూరు చేశారని అన్నారు. 239జీవో ప్రకారం అక్రిడిటేషన్ జారీకి ముందు నిబందనల మేరకు మూడు నెలలకు ఒకసారి అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వ హించకుండా నిబందనలను గాలి కొదిలేస్తు న్నారన్నారు. గత మూడు నెలల క్రితం సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వ ర్యంలో నోటిఫి కేటషన్ వెలువడగా ధరఖాస్తు చేసుకున్న అక్రిడిటేషన్ కార్డుదారులకు నేటి వరకు జారీ చేయలేదన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాల్నె సుమన్, ఆకుల రమేష్, జంపాల చక్రధర్, ఇండ్ల మహేష్, జంగిలి మధు, పెనుగొండ రామారావు, లావుడ్య మనోహర్, రామునాయక్, తోకల రామచంద్రు, ఎండి.గౌస్, శ్రీను, రాము, పురుషోత్తం, నర్తన్‌కుమార్, సాయి పాల్గొన్నారు.

# ఐదేళ్లలో చేయలేనిది నెలలో చేస్తానంటూ నిధులు లేని జీవోలు

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త

గత ఐదేళ్లుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చోద్యం చూస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థిగా ప్రకటన అయిన తర్వాత నిధులు తెచ్చానంటూ జీవోలు చూపించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎద్దేవ చేశారు. సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమా వేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రైవేటు ఏజెన్సీ వాళ్లు స్వచ్ఛందంగా పేద ప్రజలకు కుట్టు మిషన్లు బహూ కరిస్తున్న సమయంలో తానే బహు కరిస్తు న్నట్లు మాజీ ఎమ్మెల్యే ఉనికి చాటుకొని గత ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు వ్యూహ రచన పన్నారని కానీ గమ నించిన ప్రజలు కక్రుగాల్చి వాత పెట్టారని, ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా అంతర్గతంగా దరఖాస్తు తీసుకొని దళితబందు ఇస్తామంటూ ఒక్కొక్క యూనిట్‌ని ఐదు రుగు పంచు కోవా లంటూ అగ్రిమెంటు రాయించి దళితులు మోసం చేశాడ న్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభు త్వంలో ఒక్క పేద కుటుంబానికి కూడా



ఇల్లు గాని 100 గజాల స్థలం గాని ఇప్పించలేని మాజీ ఎమ్మెల్యే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామంటూ ఎన్నికల ముందు పేద ప్రజ లతో పునాదులు వేయించి కనీసం వారికి లబ్ధి దారుల పత్రాలను సైతం చూపించని దౌర్భా గ్యుడని అన్నారు. రైతు పనిముట్లకు సంబంధించి ఐదు ఏళ్లుగా గుర్తుకురాని రైతులు ఎన్నికలకు ముందు నోటి ఫికేషన్‌కు ఒక నెల రోజుల ముందు చూపించడం ఐటెం రాజకీయాలు చేయడం ప్రజలు గమని స్తున్నారని మరో మారు ప్రెస్ మీట్‌లు పెట్టి తనను ఉద్దేశించి మాట్లాడితే ప్రజల చేతిలో మరో మారు గుణపాఠం తప్పదని హెచ్చ రించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వ మని ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభు త్వం కట్టుబడింది. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్, నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జంపన్నవాగు పనులను ప్రగతిలోకి తేవాలి ..!

**-భక్తులకు స్నానాలకు నీళ్ళు లేక అవస్థలు**

**-ఇంకా పనులు ప్రారంభించకపోతే ఏ విధంగా ఉంటుంది**

**-రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుంది**

**-జాతర సమీపిస్తుండగా పనులు తొందరగా చేపట్టాలి**

**-ఐటిడిఏ పీవో అంకిత్, క్వాలిటీ, ఎంఐ అధికారులకు ఆదేశం**

మేడారం, ప్రభాతవార్త :



మహాజాతర సమీపిస్తుండగా భక్తుల రద్దీ పెరుగుతుందని ఈ ఆదివారం నాడు భక్తులు ఇసుక పోస్తే రాలని విధంగా తరలి వచ్చారు. అధికారులు కూడా సహాయ చర్యలు చేయని విధంగా భక్తుల రద్దీ పెరిగింది. ఈ క్రమంలో లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులు చెల్లిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై సాగునీటి అధికారులు పనులు చేపట్టాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఐటిడిఏ పీవో అంకిత్ హెచ్చరించారు. సోమవారం మేడారాన్ని సందర్శించి జంన్నవాగులో చేస్తున్న ఇసుక లెవెలింగ్ పనులను పరిశీలించారు. అంతేకాకుండా జంపన్నవాగు పొడుగునా కొత్తూరు నుండి ఊరట్టం కాజ్వే వరకు భక్తులు స్నానాలు చేసేందుకే ఏర్పాట్లు చేయాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జంపన్నవాగు వద్దకు ఐటిడిఏ పీవో సందర్శించిన విషయం తెలుసుకున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఎం.ఐ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయంపై ఐటిడిఏ పీవో అధికారులతో మాట్లాడారు. భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాల ఏర్పాట్లు లేవని, ఇంకా ఎందుకు



ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. చాలా మంది భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వాగులోకి దిగితే నల్లాలు లేకపోవడంతో అరకొరగా ఉన్న వాగు నీళ్ళల్లో స్నానాలు తడిపుకోవాల్సి వస్తుందని, ఇదేమి పద్ధతి అని మండిపడ్డారు. సాగునీటి అధికారుల వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇంకా పనులు ప్రారంభించకపోతే ఏ విధంగా ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతర ఇంకా 40 రోజులే ఉందనగా భక్తుల రద్దీ బాగా పెరుగుతూ ముందస్తు మొక్కులిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు గతంలో కాకుండా ఈ సారి కూడా అల వ్యవహరించకుండా సౌకర్యాలను ముందస్తుగానే భక్తులకు అనుగుణంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. ఇప్పటికైనా పనుల కల్పనలో దృష్టి సారించాలని అన్నారు. ఐటిడిఏ పీవో వెంబడి ఏపీవో వసంతరావు, ఎంఐ డీఈ సదానందం, ఏఈలు, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, పనులు చేపట్టే కాంట్రాక్టర్‌లు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

**-ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరణలో డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

కాటారం, ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టాన్ని ఆయు ధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూ లనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయా లని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మో హన్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లె సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు టచ్టాన్ని ఆయుధంగా వినియో గించుకొని, ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించా లన్నారు. అవినీతి అక్రమాలను ఎదుర్కోనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని, ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారితనం ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ రావు మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మణ్, కార్యదర్శి బండి సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిషత్‌లో ముసలం

**-కలెక్టర్, జెడ్పీసీఈఓకు ఎంపీపీ ఫిర్యాదు**

పరకాల-ప్రభాతవార్త:



పరకాల మండల పరిషత్‌లో మళ్లీ ముసలం రాజుకుంది. తాజాగా ఈ మేరకు పరకాల ఎంపీపీ తక్కళ్లపల్లి స్వర్ణలత ఎంపీడీవో అనిత, ఏపివో ఇందిరలపై జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సిఈవోకు ఫిర్యాదు అంద జేశారు. వివరాలీలా ఉన్నాయి. ఎస్సీ మహిళా రిజర్వేషన్ ద్వారా తన పరకాల ఎంపీపీగా పదవి చేపట్టారు. అయితే ఎంపీడీవో అనిత తనను ఎలాంటి ప్రభుత్వ కార్యకలాపాలలో ఆ హ్వానించ కుండా అవమానానికి గురి చేయడం జరిగింది. ఆ సమయంలో తమరికి ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన సొంత గ్రామమైన వెల్లంపల్లి గ్రామంలోని ఊర చెరువు వద్ద చెరువు పండగ నిర్వహించగా తనను పిలవలేదని తెలిపారు. ఇలా పలు కార్యక్రమంలో ఆహ్వానించకుండా అవమానించారని పెర్కొన్నారు. మండల పరిషత్‌లో జరుగదున్న అవమానకర ఉదంతంను తెలుపగా ఎన్నికల కోడ్ వచ్చింది. ఎన్నికల తర్వాత విచారణ చేస్తామన్నారు. అయితే రెండు నెలలుగా విధులకు రాకుండా ఎంపీడీవో అనిత వేతనాలు, వాహన అలవెన్స్‌లు తీసుకున్నారని ఆరోపించారు. ఈ ఇద్దరు మండల పరిషత్‌లో ఉన్నంతకాలం మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం కాదని ఇక్కడ నుంచి తొలంగించారని ఎంపీపీ స్వర్ణలత ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఎనిమిది మంది బైండోవర్

ఐనవోలు,జనవరి08,ప్రభాతవార్త

జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ అధికారి చ ంద్రశేఖర్ ఆదేశాల మేరకు సోమవారం ఐనవోలు మండల పరిధిలోని గ్రామాలలో గతంలో ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన ఎనిమిది మంది ముద్దాయిలను వారి సత్ప్రవర్తన నిమిత్తం తహశీల్దార్ విక్రమ్‌కుమార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై సరిత తెలిపారు. మల్లన్న జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఉత్సవాలు సజావుగా జరగడానికి ఖిలావరంగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఐనవోలు మండలంలోని పున్నేలు, ఐనవోలు, నాగపురం గ్రామాలకు చెందిన వారిని ఎక్సైజ్ వ్యతిరేఖ చర్యలకు పాల్పడకుండా ముందస్తుగా ఎనిమిది మందిని బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ టికెట్‌కోసం కేటీఆర్, హరీషరావుకు బైరి నిరంజన్ వినతి

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎంపీ టికెట్ ఆశిస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర వ్యవస్థాపక ఉపాధ్యక్ష వరంగల్ ఇన్‌చార్జి, యూనివర్శిటీ సీనియర్ విద్యార్థి, ఉద్యమ అధ్యాపక నాయకుడు, యువమేధావి డాక్టర్ బరి నిరంజన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రవు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను బీఆర్ఎస్ పార్టీ తరుపున వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తూ కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ టికెట్ ఇవ్వ డానికి ఆశావాహంగా వారు మాట్లాడటం జరిగింద న్నారు. పార్టీ ఆవిర్భావం



కంటే ముందుకూడా కేజీ సత్యమూర్తితో తెలంగాణ ఉద్యమంల పాల్గొన్న బైరు నిరంజన్ బీఆర్ఎస్ ఆవిర్భవించిన తరువాత ఆపార్టీ విద్యార్థి విభాగం వ్యవస్థాపక సభ్యులలో ఉండి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి విభాగాన్ని విస్తరించడంలో అలాగే తెలంగాణ ఉద్యమాన్ని కేయూ వేదికగా రగిలించ డానికి విద్యార్థులను పురమా యించ డంలో ప్రముఖంగా పనిచేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇలాంటి బహుముఖ ప్రజ్ఞాశాలి, ఉద్యమ కారుడికి టికెట్ ఇవ్వడం వల్ల గెలుపు సులువు అవుతుందని విద్యా మేధావులు, విద్యా వంతులు, విశ్లేషకులు భావిస్తున్నారు.

# పార్టీలకు అతీతంగా అన్నివర్గాలకు న్యాయం చేస్తాం

## -జిల్లాసర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి8,ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటిలను తప్పకుండా అమలు చేస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచందర్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఆంగోతు బిందు అధ్యక్షతన జరిగిన జిల్లాపరిషత్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుబంధు రైతులకు ఏకరం లోపు ఉన్న వారికి వారి ఖాతాల్లో వేశామని విడుతల వారిగా మిగిలిన రైతులకు త్వరలో వేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే రెండు గ్యారెంటిలను అమలు చేశామని మిగిలిన గ్యారెంటి లకు ప్రణాళిక రూపొందించామన్నారు.



గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలో చేసిన అప్పులు విపరీతంగా ఉన్నాయని వాటివలన ప్రయోజనం లేకుండా పోయింద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో పార్టీలకు అతీతంగా అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. జిల్లా అభివృద్ధి కొరకు అందరం కలసి పనిచేద్దామని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో అనేక అవకతవకలు ఉన్నాయని వాటన్నింటిని రద్దు చేసి అన్నివర్గాలకు న్యాయం జరిగేలా ప్రణాళిక రూపొంది స్తున్నామని అన్నారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయంలో రైతులకు అధిక ప్రాధాన్యత కల్పించా మన్నారు. రైతులకు ఎన్ని ఏకరాలకు రైతుబంధు ఇస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పేద పిల్లలు చదువుకునేలా మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ బడులను బలోపేతం చేశామన్నారు. గత ప్రభుత్వం తీసు కొచ్చిన దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంధు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి కవిత, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే మురళి నాయక్, సిఈవో రమాదేవి, వివిధ మండలాల జెడ్పిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సంబందితశాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ బిల్లులు విడదలయ్యేలా కృషిచేస్తా..

## -ఎమ్మెల్యే రామచంద్రునాయక్

కురవి,జనవరి8,ప్రభాతవార్త



డోర్నకల్ నియోజ కవర్గం లోని పలు గ్రామ పంచాయతీల బిల్లులను తక్షణమే విడుదల చేసే విధంగా అధికారులతో మాట్లాడి చర్యలు తీసు కుంటానని డోర్నకల్ నియోజ కవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామ చంద్రునాయక్ అన్నారు. సోమవారం ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ హాజరై మాట్లాడుతూ వచ్చే నెల ఫిబ్రవరి 3 పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసిల పదవికాలం ముగియనుండడంతో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడదల అయ్యేలా చూడాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు జెడ్పిటిసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా జిల్లా కలెక్టర్‌తో సమావేశమై పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా తన వంతు కృషిచేస్తానన్నారు. అనంతరం జర్నలిస్టుల ఆధ్వర్యంలో మండల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరస్వతి, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, తహశీల్దారు సునిల్‌రెడ్డి, రవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్ రైస్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేస్తాం

మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త

సి.ఎం.ఆర్ రైస్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. సోమవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి సిఎంఆర్ రైస్ లక్ష్యాలను జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వానాకాలం కు సంబందించి ఒక లక్ష 56మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 82వేల సిఎంఆర్ రైస్ పూర్తి చేసి 78శాతం పంపించడం జరిగిందన్నారు. యాసంగి పంటకు సంబందించి 95లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం ఉండగా 15లక్షల సిఎంఆర్ రైస్ డెలివరి చేసి 23శాతంతో పంపిణీ చేసి ఉన్నామని జనవరి 31లోగా పూర్తి లక్ష్యాలను సాదిస్తా మన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ పాల్గొన్నారు.



# మానుకోట జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీని ప్రక్షాళన చేయాలి

మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి 239జీవో ప్రకారం జిల్లా కమిటీ చైర్మన్‌ను తప్పుడు ధృవపత్రాలతో తప్పుదోవ పట్టించి కొంతమంది జర్నలిస్టులు కమిటీలోకి వచ్చారని మహబూబాబాద్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ మట్టూరి నాగేశ్వర్‌రావు ఆరోపించారు. సోమవారం సంబందిత వినతిపత్రాన్ని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీని ప్రక్షాళన చేసి అనర్హులను తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ చోరవ తీసుకొని అక్రిడిటేషన్ కమిటీని పూర్తిగా రద్దు చేయాలన్నారు. 239జీవో ప్రకారం ప్రతి యూనియన్ నుండి తమ యూనియన్ లెటర్ తెచ్చిన వారిలో ఒక్కరి చొప్పున తీసుకోవాలని ఆయన కోరారు. నిజమైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.




# క్రీడా పోటీల్లో ఎల్‌బీ కళాశాలకు పతకాల పంట


ప్రభాతవార్త, వరంగల్ :



ఆలిండియా ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ సొసైటీ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ లాల్‌బహుదూర్ (ఎల్‌బీ) కళాశాల క్రీడాకారులు రాణించి పతకాల పంట పండించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. సూర్యపేట జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఈ పోటీలు జరుగాయని చెప్పారు. 400 మీటర్ల పరుగు పంథెంలో ఎ.కోసయ్య అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం, సౌరవ్ పాటిల్ రజత పతకం గెలుచుకున్నారు. అలాగే 100 మీటర్ల పరుగు పోటీల్లో కోసయ్య రజత పతకం సాధించాడు. కబడ్డీ పోటీల్లో బాల,బాలికల విభాగంలో ద్వితీయ స్థానం, ఖోఖో బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపల్ ఆరుణ డిహెచ్ రావు, సెక్రటరీ ఈ. రాజేందర్, ఫిజికల్ డైరెక్టర్ బి. ప్రభాకర్‌గౌడ్, గేమ్స్ కమిటీ సభ్యుడు లింగా రాజేశ్వరరావు, బి.శృతి, బి.రజని,జి.సునిత, అధ్యాపకులు, తదతరులు అభినందించారు.

# వాలీబాల్‌లో జేఎన్ఎస్ జట్టుకు ద్వితీయ స్థానం

ప్రభాతవార్త, సుబేదారి :



వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం జట్టు రాణించి ద్వితీయ స్థానంలో నిలిచింది. హనుమ కొండ జిల్లా హసన్‌పర్తిలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. హోరాహోరీగా సాగిన ఫైనల్స్‌లో మేడా రం జట్టు ప్రథమ స్థానం సాధించగా, జేఎన్ఎస్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. గెలుపొందిన క్రీడాకారులను హనుకొండ డీవైఎస్ఓ గగులోతు అశోక్ కుమార్, హనుమకొండ డీఎస్ఏ వాలీబాల్ కోచ్ జీవన్‌గౌడ్, అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# ఐనవోలు ఎస్సై నవీన్‌కుమార్ సస్పెండ్

ఐనవోలు,జనవరి08,ప్రభాతవార్త




గంజాయి కేసులో ఎన్‌డిపిఎస్ గైడ్ లైన్స్ అను సరించి దర్యాప్తు చేపట్ట కుండా విధుల్లో అలసత్వం ప్రదర్శించి నందుకు ఐనవోలు ఎస్సై వంగాల నవీన్ కుమా ర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం వీఆర్‌లో విధులు నిర్వహిస్తున్న జి.అనిల్ కుమార్‌ను ఐనవోలు నూతన ఎస్సైగా నియమిస్తూ సిపి ఉత్తర్వులు జారీ చేశారు.

# జనగామ వార్త



## చేపల పచ్చళ్లకు మండలగూడెం గ్రామం బ్రాండ్ అంబాసిడర్ కావాలి

*రఘునాథపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :*

పచ్చటి కొండల నడుమ మధ్య ఉన్న చెరువులతో లభించే చేపలతో నాణ్యమైన రుచికరమైన చేపల పచ్చళ్ల తయారు చేసే కేంద్రంగా మండలగూడెం గ్రామం తెలంగాణకే బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచి గెలువాలని మహిళలకు మండలి డిప్యూటీ చైర్మన్ డా.బండప్రకాష్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని మండలగూడెం గ్రామంలో మత్స్య కార్మికసంఘం మహిళ సంఘం సభ్యులైన 60మందికి జనగామ యూనియన్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు ద్వారా ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున రూ.30లక్షల చెక్కులను కడియం శ్రీహరి, బండప్రకాష్ చేతుల మీదుగా అందచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలతోనే అభివృద్ది సాధ్యం అవుతుందని, బ్యాంకు రునాలు తీసుకున్న



మహిళలు చేపల పచ్చళ్లు, చేపలు విక్రయించి ఆర్థికంగా ఎదగడంతోపాటు పలువురికి ఆదర్శంగా నిలువాలని సూచించారు. హన్మకొండక చెందిన ఓ గ్రూపు సభ్యులు పదిమంది కలిసి పిండి వంటలు చేసి అమెరికాకు సప్లయ్‌చేస్తూ నెలకు ఒక్కొక్కరు సాఫ్ట్‌వేరు ఉద్యోగికంటే ఎక్కువ సంపాదిస్తున్నారని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో రెండు వివోల సంఘాలు, ఒక్కటి మత్స్యకార్మిక సంఘం ఉందని, వారు ఏదేని మీటింగ్‌లు ఏర్పాటు చేసుకుంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఒక్క కమ్యూనిటిహాల్ మంజూరు చేయాలని మహిళలు కోరడంతో కడియం సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్మాణంకోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ బిడ్డ డాక్టర్ మాచర్ల భిక్షపతి మత్స్యకార్మికసంఘం అభివృద్దికి పాటుపడుతూ మహిళలకు బ్యాంక్ రుణాలు ఇప్పించడం అభినందనీయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, కల్నల్ మాచర్ల భిక్షపతి, జిల్లా రైతు సమన్వయసమితి సభ్యులు మారజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గొరిగె రవి, జిల్లా నాయకులు రావెల రవి, కట్లసదానందం, సర్పంచ్ ఉత్తెపు ఉమానత్యనారాయణ, గుడి రాంరెడ్డి, టి.సురేందర్‌రెడ్డి, మద్దపల్లి సునీత, చెంచు రమేష్, లోనే శ్రావణ్‌కుమార్, జేరిపోతుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తు మినీ సమావేశ మందిరంలో మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లూయిస్‌బ్రెయిలీ 215వ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ సుహాసిని హాజరయ్యారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ తెలంగాణ అంధుల కమిటీ ప్రెసిడెంట్ ఎ.కుమార్, డి.ఉదయ్‌కేతన్, సభ్యులకు సన్మానం చేసి లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా కేక్ కట్‌చేశారు. అలాగే అంధుల బ్రెయిలీ క్యాలెండర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మనోనేత్రంతో చూసే అంధులు ఎంతో గొప్పవారన్నారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు, ఇందిరమ్మ ఇళ్లు, లూయిస్ బ్రెయిలీ జయంతి రోజున జనరల్ హాలిడే, 50శాతం రాయితీ నుంచి ఉచిత ప్రయాణం, 5లక్షల ప్రోత్సాహకాలు తదితర సౌకర్యాల గురించి దివ్యాంగులకు లభించేందుకు సౌకర్యాలు, సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారిణి జె.జయంతి, డీఎంహెచ్ఓ ప్రశాంత్, డీఆర్‌డీఎ, డీపీఎం వినీత, బి.కార్తిక్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామాలయం అక్షింతలు పంపిణీ

*జనగామ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :*



అయోధ్య శ్రీ రామాలయం తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతల పంపిణీ కార్యక్రమం జనగామ పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలో స్థానిక శ్రీనగరేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నుంచి ప్రారంభమై వైశ్యభవన్ రోడ్ కూరగాయల మార్కెట్ రోడ్డు, స్టేషన్‌రోడ్డు, పాతబీట్ బజార్, నెహ్రూపార్కు ఏరియా, శివాలయం వీధి పురవీధుల గుండా ఇంటింటికి వెళ్లి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంయోగ గుణికంటి రామకృష్ణ, ఏరియా సంయోగ తడకమల్ల నరసింహారావు, ప్రతినిధులు ఐత శ్రీనివాస్, రామిని రాజేశ్వర్, ఎర్రం హనుమంతరావు, నాళ్ల మధు, మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన యాద రాములు

*రఘునాథపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి ఇన్‌చార్జి సర్పంచ్‌గా యాదరాములు సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న గ్రామసర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ ఎస్సీ,ఎస్టీ కేసులో 12రోజుల పాటు రిమాండ్‌లో ఉండడంతో అతనిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు గతంలో ఉపసర్పంచ్‌గా విధులు నిర్వర్తిస్తున్న యాదరాములును తాత్కాలిక సర్పంచ్‌గా పంచాయతీ కార్యదర్శి కవిత సోమవారం బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా యాదరాములు మాట్లాడుతూ గ్రామస్తులు, యువత అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.

## ఉచితంగా బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు

*జనగామ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :*

లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో జనగామలోని ఆదిత్య ఆస్పత్రి నందు ప్రముఖ సన్ ఫార్మా కంపెనీ సౌజన్యంతో సోమవారం ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ (బిఎండి) పరీక్షలను నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల భిక్షపతి, క్లబ్ జోన్ చైర్మన్ జైనరమేష్ తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకులు సన్‌ఫార్మా కంపెనీ ప్రముఖులు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సుమారు 150మందికి పైగా ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ పరీక్షలు సుమారుగా రూ.2.25లక్షల విలువ ఉంటుందన్నారు. ఈ పరీక్షల ద్వారా మన శరీరంలోని ఎముకల యొక్క గట్టితనం, పెలుసుతనం ఒక నిర్ధారణ చేసుకుని దాని ద్వారా ఎముకల యొక్క ఆరోగ్యస్థితి అయిన సాంద్రత, ఘనపరిమాణం తెలుసుకొనుటకు చేసే పరీక్షలు కావున చేసుకున్న వారు వారియొక్క ఎముక స్థితి తెలుసుకుని అవసరమగు వారికి తగు చికిత్స, నివారణ చర్యలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు జైన సంధ్యారాణి, ఆదిత్య హాస్పటల్ యాజమాన్యం దొర్నాల రమేష్, రవికిరణ్‌రెడ్డి, బద్రినాథ్, రాజేష్, హరీష్‌రెడ్డి, హేమలత, శారద, అశ్విని, నాగలక్ష్మీ, వంశీ, ఇతర క్లబ్ సభ్యులు గట్టు శ్రీనివాస్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసోమేశ్వర ఆలయంలో టెండర్లకు ఆహ్వానం

*పాలకుర్తి, జనవరి 8 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో ఈనెల 11న 2024సంవత్సరానికి సప్లయ్ చేయుటకు సీల్‌టెండ ర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. సీల్ టెండర్లలో పాల్గొనే వారు ఈనెల 10న బుధవారం సాయంత్రం 5గంటల వరకు దేవస్థాన కార్యాలయంలో స్వామిపేరుతోగల జూట్‌బ్యాగ్‌తో పూజా సామాగ్రి సప్లయ్ చేయుటకు రూ.10వేలు, తడకలు, పందిర్లు, క్యూలైన్, ఏర్పాటు, స్వామి శేషవస్త్రాలు సప్లయ్ చేయుటకు మహాశివరాత్రి ఇతర పర్వదినములలో పూల అలంకరణ, లైటింగ్ డెకరేషన్, టికెట్ బుక్స్ ఇతర ప్రింటింగ్ పనులు, రంగులు, సున్నంలో సప్లయ్ చేయుటకు, రంగులు, సున్నాలు వేయుటకు మొదలగు వాటికి రూ.1వేయి చెల్లించి షెడ్యూల్ పొందాలని తెలిపారు. పూజాసామాగ్రి సప్లయ్ చేయుటకు దేవస్థానం నిర్ణయించిన ప్రకారం అభిషేకం, వాహనపూజ సామాగ్రి టెండర్లను డ్రా పద్దతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ డబ్బులు తిరిగి వాపసు ఇవ్వబడదని తెలిపారు. ఈ సొమ్మును దేవస్థానం ఖాతాలో జమ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## ఏకశిల ఐటీఐలో నిర్వహించిన జాబ్‌మేళాలో 18మంది ఎంపిక

*జనగామ టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలో ఉపాధి అధికారి జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం ఏకశిల ఐటీఐ జనగామలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈసందర్భంగా జాబ్‌మేళాలో సుమారుగా 80ఖాళీలు మెషిన్ ఆపరేటర్, సిస్టమ్ ఆపరేటర్ పోస్టులకు గాను వెల్‌స్పన్ గ్రూప్ హైదరాబాద్ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలో సుమారు 75మంది అభ్యర్థులు హాజరు కాగా, ఇంటర్వ్యూలో మొత్తం 25మంది అభ్యర్థులకుగాను 18మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలియచేశారు.

## కాంగ్రెస్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన గోదల వంశీధర్‌రెడ్డి

*జనగామ రూరల్, జనవరి 8 ప్రభాతవార్త :*

పెంబర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ, యూత్ కమిటీకి కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి, శివరాజ్ శుభాకాంక్షలు తెలియచేశారు. జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ, యూత్ నూతన కమిటీని జనగామ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జనగామ మండల నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా బండ్రు సిద్దులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆత్మకూరు భానుచందర్ ఉపాధ్యక్షులుగా బస్వరాజ్ మల్లేశ్, సంకటి వినయ్, ప్రధాన కార్యదర్శిగా శాగ పృధ్విరాజ్,



రాపోలు, కార్యదర్శులుగా రాపోలురాజు, మంగ శ్రీకాంత్, కోశాధికారిగా తువ్వుడు హరీష్, సహాయ కోశాధికారిగా బక్కినర్సింగ్ తోపాటు కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సోమవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి, శివరాజ్ నూతనంగా ఎన్నికైన గ్రామశాఖ అధ్యక్షులు బండ్రుసిద్దులు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు భానుచందర్‌తోపాటు తదితర కార్యవర్గాన్ని కలిసి శుభా కాంక్షలు తెలియ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ పటిష్టతకు కృషిచేయాలని తెలి పారు. కార్యక్రమంలో గొలుసుల చిన్న, గొలుసుల శంకర్, బక్కినాగ రాజు, బంద నవీన్, చిన్నబోయిన సంతోష్, అలకుంట్ల శంకర్, కేశపురం అయిలయ్య, గణేష్ రాజు, మహ్మద్ అహ్మద్, అంబాల సంపత్, సంకటి యాదగిరి, ఆత్మకూరి స్వామి, బుర్రి కరుణాకర్, గొలుసుల దుర్గాచలం, ఒగ్గు ఆంజనేయులు, గోనెల సమ్మయ్య, డి.రామ్‌యాదవ్ పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటో గ్రాఫర్‌కు సంతాపం

**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు అంగడి సెంటర్‌లో సోమవారం గురు ఫోటో స్టూడియో బల్సుకురి కృష్ణముదిరాజ్ దశదినకర్మ సంతాపంలో డివిజన్ ఫోటో గ్రాఫర్స్ పాల్గొని ఒక నిమిషం మౌనం పాటించి భార్య ప్రమీల, కుమారుడు శ్రీనుబాబు, వాసంతి కుటుంబ సభ్యులను పరామర్శించి నర్సంపేట మండల గౌరవ అధ్యక్షులుగా గట్ల అమరేందర్ మాట్లాడుతూ గత 65 సంవత్సరాలుగా ఫోటో గ్రాఫర్‌గా ప్రజలకు సేవలు అందిస్తూ కొనసాగి 20 సంవత్సరాలుగా నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా నర్సంపేట ఫోటోగ్రాఫర్ల అభివృద్ధికి ఎంతో శక్తి వంచనగా కృషి చేసి అధ్యక్షులుగా నర్సంపేట ఫోటో గ్రాఫర్ల అభివృద్ధికి ఎంతో శక్తి వంచనగా కృషిచేసి జిల్లా జిల్లా రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించిన నర్సంపేట ఫోటో గ్రాఫర్ వృత్తిలో ఆధారపడ్డ ప్రతి ఫోటో గ్రాఫర్‌కి



క్రమశిక్షణ పద్ధతి నేర్పినటువంటి ఫోటో గ్రాఫర్ బలుకూరి కృష్ణ జ్ఞాపకాలు గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు గిరగాని దుర్గస్వామిగౌడ్, బాలచందర్, తక్కలపల్లి సోమేశ్వర్, బండారి సంతోష్, దొంతి సంతోష్‌కుమార్, అల్లంపెల్లి నరేష్, కుసుమ శంకర్, బేతి కన్నయ్య, కుసుమ రాజు, గోపి, శ్యామ్, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, రాజు, శివ, శ్రీనివాస్, మహేష్, ప్రకాష్, మచ్చిక రాజ్‌కుమార్, తదితర ఫోటో గ్రాఫర్లు కుల బాంధవులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇంచార్జిగా డ్యాగల శ్రీనివాస్



**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

నేషనల్ మ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్ ఆర్సీ) వరంగల్‌జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న డ్యాగల శ్రీఇనవాస్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డా.పి.సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావు డ్యాగల శ్రీనివాస్‌ను వరంగల్ జిల్లా అధ్యక్షునితో పాటు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జిగా బాధ్యతలు ఇస్తున్నట్లు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా అధ్యక్ష పదవితో పాటు నాపై నమ్మకంతో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంపత్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు అయిలినేని శ్రీనివాసరావులతోపాటు రాష్ట్ర కమిటీ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలిపెల్లి గంగా ప్రసాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగాధరం, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు విశ్వనాథులు, రమేష్, యూత్ వింగ్ కన్వీనర్ పైడిమర్రి రవీందర్‌లు పాల్గొన్నారు.

## క్యాలెండర్,డైరీలు సర్వీసుకు దిక్సూచిగా పని చేస్తాయి



**నర్సంపేట, జనవరి 8, ప్రభాతవార్త**

సర్వీసు పరంగా క్యాలెండర్,డైరీలు దిక్సూచీగా పని చేస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కునమల్ల కొమ్మాలు, మండల మానిటరింగ్ అధికారి కొర్ర సారయ్యలు అన్నారు.మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం డిటిఎఫ్ క్యాలెండర్లు,డైరీలను ఆవిష్కరణ చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో రావలసినవి తెలియం జరుగుతుందన్నారు.విద్యాపరంగా వివిధ విషయాలు పొందుపరచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సర్దార్, ప్రధాన కార్యదర్శి పుజారి రవి, కొర్ర చందర్, మర్ద వెంకటేశ్వర్లు, కె.నాగేశ్వర్, పి.సంతోష్ కుమార్, పాలడుగుల రాజేందర్, బిచ్చి రాములు, గోపాల్‌రావు, రమేష్, కిషన్‌సింగ్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి



**కొత్తగూడ జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని వేలుబెల్లి గ్రామానికి చెందిన మోకాళ్ళ నాగమల్లయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందడంతో పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి, ఎంపీపీ బానోత్ విజయరూప్‌సింగ్, గ్రామ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మిసురేందర్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు ఉల్లెంగుల రమేష్,ఉప సర్పంచ్ ఉల్లెంగుల సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లాడి రాజు,మాజీ డైరెక్టర్ వజ్జ రమేష్,పిఎసిఎస్ డైరెక్టర్ వజ్జ జంపయ్య,సోలం వెంకన్న,బుచ్చిరాములు,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ యువత రాజకీయాల్లోకి రావాలి తుడుందెబ్బ

**కొత్తగూడ జనవరి 8 ప్రభాతవార్త**

ఆదివాసీ యువత రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా వార్డు నంబర్ స్థాయి నుంచి సర్పంచులుగా, ఎంపీటీసీ,జెడ్పీటీసీ లుగా ఉంటూ ప్రత్యేక్ష రాజకీయాల్లోకి రావాలని తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు.సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ భారత రాజ్యాంగ హక్కుల అమలు కోసం ప్రజాప్రతినిధులు గా ఉంటూ ఆదివాసీల చట్టాలను పరిక్షించు కునే దిశగా ఆదివాసీల పోరాటాలను ఉధృతం చేసేందుకు సిద్ధం కావాలని అన్నారు.ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపునిస్తుందని అన్నారు. ఎస్యలు పరిష్కారం కాక పోగా రాజకీయ పార్టీల ద్వారా ఆదివాసీలపై అణచివేత కొనసాగుతుందని అందుకే ఆదివాసులు తమకు తాముగా పరిపాలించుకునే విధంగా మా ఊళ్ళో మా రాజ్యం నినాదం తో ఆదివాసీలు ముందుకు సాగాలని పిపునిచ్చారు.

# నర్సంపేట వార్త

## నెక్కొండ ఎస్సీ హాస్టల్ స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



**నర్సంపేట, జనవరి8, ప్రభాతవార్త**

నర్సంపేట డివిజన్లోని నెక్కొండ షెడ్యూల్ కులాల బాయ్స్ హాస్టల్ స్థలాన్ని కబ్జా గురికాకుండా కాపాడాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ వరంగల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగ్గా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి నెక్కొండ ఎస్సీ హాస్టల్ స్థలానికి కబ్జాకు గురి కాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

## రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

**నెక్కొండ, జనవరి 8, ప్రభాతవార్త**



మనస్థాపానికి లోనైన వ్యక్తి రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుడి యాకయ్య(50) వ్యక్తిగత కారణాలు వల్ల జీవితంపై విరక్తి చెంది నెక్కొండ రైల్వే స్టేషన్ నందు డౌన్‌లూప్ లైన్‌పై వెళ్ల 17406 కృష్ణఎక్స్‌ప్రెస్ రైలుబండి కింద పడి ఆత్మహత్య చేసుకోగా శరీరం రెండు ముక్కలైంది. శవపంచనామా అనంతరం మృతుని కొడు యశ్వంత్‌కు మృతదేహాన్ని అందించినట్లు వారు పేర్కొన్నారు.

## గంగారం మండలంలో అక్షితల పంపిణి సందడి



**గంగారం, జనవరి 8, ప్రభాతవార్త**

గంగారం మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం అయోధ్య రాముడి అక్షితలను పలు కుటుంబాలకు అందజేసారు. ఈమేరకు పెద్దఎల్లాపురం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు కోమట్లగూడెం రామాలయం నుండి శ్రీరాముడి పూజిత అక్షితలు తీసుకొని గ్రామానికి వెళ్లి వాటిని ఇంటింటికి పంపిణి చేసారు. జైశ్రీరాం నినాదాలతో మారుమోగించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలతో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మత్తు భారినపడి యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి

-గంజాయి, మాదకద్రవ్యాలు సేవిస్తే కఠిన చర్యలు..

-వాహనాలపై వేగ నియంత్రణ ఉండాలి..

-రాష్, త్రిబుల్ డ్రైవ్ చేస్తే చర్యలు తప్పవు

-35 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

-కాటారం గంటగూడెంలో పోలీసుల కార్డెన్ సర్చ్

*కాటారం, జనవరి 8, ప్రభాతవార్త*

యువత గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు.



కాటారం మండలకేంద్రంలోని గంటగూడెంలో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. 35 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం యువత, ప్రజలతో పోలీసు అధికారులు మాట్లాడారు. యువత చెడువ్యసనాలకు బానిస కావద్దని సూచించారు. తల్లిదండ్రులు కలలు కన్న వారి కోరికలను నెరవేర్చేందుకు చదువును ఎంచుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈమధ్య కాలంలో ఎక్కువగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి ఆరోగ్యాలతో పాటు కన్న తల్లిదండ్రుల ఆశలను అడిఆశలు చేస్తు కాలంచెల్లుతున్నారని అన్నారు. యువత తల్లిదండ్రులు వారి కుమారులు సన్మార్గంలో పయనిస్తున్నారో లేదో అప్పుడప్పుడు సరి చూసుకోవాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. యువత రోడ్లపై రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా ఎలాంటి వాహన పత్రాలు లేని వాహనాలను నడుపుతూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. కావున యువతకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు అలాంటివి జరుగకుండా చూసుకోవాలని, ఏదైనా ప్రమాదాలు జరుగరానివి జరిగితే వారిపై పెట్టుకున్న ఆశలు, ఆశయాలు అన్ని పోతాయని అన్నారు. ఇకనుండి రోడ్లపై యువత రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, భారీ శబ్దాలతో వాహనాలు నడిపితే వారిని గుర్తించి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కాటారం పి ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి రూరల్, జనవరి 8 ప్రభాతవార్త:*



చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను విద్యాశాఖ అధికారి రాంకుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, గురుకుల పాఠశాలలో విద్యార్థులు టాలెంట్‌టెస్టులో పాల్గొనాలన్నారు. ప్రతీ సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఈ టెస్టు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో శ్రీధర్, లక్ష్మణ్, కరుణాకర్, బోట సాంబయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలి

*భూపాలపల్లి రూరల్, జనవరి 8 ప్రభాతవార్త:*



కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని మాల మహానాడు సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బామండ్లపల్లి అశోక్, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ సరళిని పరిశీలించిన మున్సిపల్ ప్రాంతీయ సంచాలకులు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ(ఆన్‌లైన్) సరళిని సోమవారం వరంగల్ ప్రాంతీయ సంచాలకులు, మున్సిపల్ పరిపాలన(ఆర్‌డియంఏ) షాహీద్ మసూద్ భూపాలపల్లి మున్సిపాలిటీని సందర్శించి పరిశీలించారు. కార్యాలయంలో జరుగుతున్న కంప్యూటరీకరణ సరళిని పరివీలించి, ఆన్‌లైన్ నమోదు తప్పులు లేకుండా, దరఖాస్తుదారుని వివరములు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సిబ్బందికి తెలిపారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని కమీషనర్ సూచించారు. ఆయన వెంట కమీషనర్ అనిల్ కుమార్, టిపిఓ సునీల్ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ మానస, ఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.



## కోలా జనార్ధన్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*గణపురం, జనవరి 8, ప్రభాతవార్త*



మండలకేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కోలా జనార్ధన్ పటేల్ దశదిన కర్మ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొని జనార్ధన్ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో వారివెంట భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, సర్పంచ్‌లు నారగాని దేవేందర్ గౌడ్, రామంచ భద్రయ్య, ఎంపిటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, సీనీయర్ నాయకులు ముక్కెర సాయిలు, చాంద్ పాషా, తంగల్లపెల్లి వెంకన్న, మోటపోతుల చందర్, బోయిని సాంభయ్య, ఆవుల రవి, వావిలాల మొగిలి, ఈర్ల సారయ్య, పాశికంటి రామకృష్ణ, మార్క కుమార్, మార్క మొగిలి, మద్దెల అశోక్, భీష్మచారి, బొబ్బల సాంభయ్య, సోషల్ మీడియా కన్వీనర్ హాఫీజ్ ఉన్నారు.

## కోటగుళ్లు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

*గణపురం, జనవరి 8, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండలకేంద్రానికి చెందిన శ్రీపతి మంజుల-రాజు, ముప్పిడోజు శిరీష-శరత్ దంపతులు సోమవారం గోశాలలోని గోవులకు దానా బస్తాలను అంద జేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

-ఎస్ఐ మచ్చ సాంభమూర్తి

-శ్రీ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

*గణపురం, జనవరి 8, ప్రభాతవార్త*

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మచ్చ సాంభమూర్తి తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ..ప్రస్తు పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేటి పరిస్థితులలో దొంగతనాలు చేయడం చాలా కష్టంగా మారిందని, పటిష్టమైన పోలీసు వ్యవస్థ దానికనుగుణంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి



పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వీటన్నిటి కారణంగా దొంగతనాలు చేయడం కత్తిమీద సాముగా మారిందన్నారు. ఒకవేళ ఎక్కడైనా దొంగతనం జరిగినా పోలీస్ వ్యవస్థ తక్కువ సమయంలోనే చేధించడం వారిని పట్టుకోవడం వంటి కారణాలతో దొంగతనం చేసేవారు కనుమరుగవుతున్నారని, అదే సమయంలో పదింతలుగా సైబర్ నేరాలు చేయడానికి నేరగాళ్లు తమకున్నటువంటి ప్రధాన వనరుగా సైబర్ క్రైమ్స్‌ను మార్చుకొన్నారని, దేశంలో ఎక్కడి నుండో ఆపరేటింగ్ చేస్తూ అమాయకులైన ప్రజలను ఆర్థికంగా సైబర్ మోసాలు చేయడం జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి తద్వారా సైబర్ నేరాలు జరగకుండా చూడాలని, ఇట్టి సైబర్ నేరాలలో ఓటిపి నెంబర్, స్క్రాచ్ కార్డు, ఆన్‌లైన్ గేమ్స్, గిఫ్ట్, కూపన్, ఓచర్స్ జరిగే సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిశెట్టి భానుచందర్, స్రవంతి, కానిస్టేబుల్ సతీష్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప మహాపడిపూజ

గార్ల, జనవరి8 ప్రభాతవార్త:



హరిహరసుతుడు మణికంఠ స్వామి మహాపడిపూజ మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారణ స్వాములు అత్యంతవైభవంగా, కన్నుల పండువగా జరుపుకున్నారు. శ్రీధర్మశాస్త్ర పీఠం ఆద్వర్యంలో 40మంది అయ్యప్ప మాలధారణ స్వాములు స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అయ్యప్ప పీఠం ఏర్పాటు చేసుకొని నిత్యం సూర్యోదయం ముందు తెల్లవారుజామున, మద్యాహ్నం బిక్షంకు ముందు, సూర్యస్థమయం తరువాత చన్నీటి స్నానాన్ని ఆచరించి నిష్ఠగా పూజలు నిర్వహిస్తు, స్వాత్విక ఆహారం తీసుకుంటు 41రోజులు కఠిన నియమాలను పాటిస్తు పూజలు నిర్వహించాల్సి ఉంటుంది. స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ ఆవరణంలో ఆదివారం రాత్రి అయ్యప్ప మాలధారణ స్వాములు అరటిమట్టలతో గణపతి, కుమారస్వామి, అయ్యప్పస్వామి,వివిధ రకాల దేవతామూర్తులకు ప్రత్యేక గుళ్ళు నిర్మించి వివిధ రకాల పూలతో, రంగు రంగుల దీపకాంతులతో అట్టహాసంగా అలంకరించారు. ఈపడిపూజకు గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయరాముడు, తానం కొండల్ స్వాములు అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలతో పడిపూజలు భకితశ్రద్దలతో నిష్ఠగా నిర్వహించారు. అయ్యప్ప భజన బృందంతో పాటు అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొనడం భక్తితో కూడిన అలంకరణగా మారింది. భక్త భజన మండలి ముక్కోటి దేవతా మూర్తులను ఒక్కొక్కరిని గానామృతంతో తలుచుకుంటు ఆలపించిన పాటలతో భక్తులు భక్తిపరవశంలో మునిగిపోయారు. తొలుత అయ్యప్పస్వాములు మండల కేంద్రంలోని ప్రధానపురవీధుల గుండా నగరసంకీర్తన భక్తిగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌స్వామి, స్వాములు పందులనారాయణ స్వామి, జయశంకర్‌స్వామి, రవీందర్‌స్వామి, రమేష్‌స్వామి, రాముస్వామి, కిషోర్‌స్వామి, అరుణ్‌స్వామి, సంపసాల వెంకటేశ్వర్లు, మండా శ్రీనుస్వామి, రమేష్‌స్వామి, గుండ్లపల్లి సంతోష్‌స్వామి, ఐలీరవీందర్‌స్వామి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జనవరి8 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని చేరి అ న ు భ వ జ్ఞు లై న అద్యాపకులు బోధించే నాణ్యమైన విద్యను స ద్వి ని యో గ ం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు అన్నారు. రానున్న విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆద్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆడ్మిషన్ డ్రైవ్‌లో ఆయన మాట్లాడుతు లక్షల రూపాయలు ఫీజు వసూలు చేస్తున్న ప్రవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో మెరుగైన అనుభవంతో కూడిన విద్య అందించడం జరుగుతుందని, విశాలమైన తరగతి గదులు, మైదానం, పోటీపరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, రూపాయి ఖర్చులేకుండా ఉచితంగా అడ్మిషన్ తీసుకొని నాణ్యమైన విద్య అందించడమే కాక ప్రభుత్వం స్కాలర్‌షిప్ అందించడం జరుగుతుందని సూచించారు. కళాశాలలో గ్రంధాలయం, సమాజసేవలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాలతో భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అదిరోహించే విధంగా విద్యార్థులను తయారు చేస్తుందని అన్నారు. ప్రతిఒక్కరు ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఉచిత నాణ్యమైన సృజనాత్మకమైన విద్యను సద్వినియోగం చేసుకుంటు ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల అద్యాపకులు వేముల రవీందర్, తోట నాగేశ్వరావు, యు.శ్రీనివాస్, తదితరులున్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన యాదవసంఘం

గార్ల, జనవరి8 ప్రభాతవార్త:

మండల ఎస్సైగా ఇటీవల నూతనంగా పదవీబాద్యతలు స్వీకరించిన ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్‌ను మండల యాదవసంఘం సోమవారం స్థానిక రక్షకభట నిలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా సంఘం జిల్లా అద్యక్షులు సూత్రపు రాజుయాదవ్, జిల్లా గౌరవ సలహదారులు మీగడ శ్రీనివాస్, మండల అద్యక్షులు గోళ్ళగణేష్ యాదవ్ ఆద్వర్యంలో సంఘం నాయకులు ఎస్సైకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మెమొంటో అందించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌యాదవ్, జడశ్రీనుయాదవ్, దుర్గారావు యాదవ్, శేషుకుమార్ యాదవ్, తదితరులున్నారు.

## ఏపి అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మరిపెడ,జనవరి8,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి టీచర్లు అండ్ వర్కర్ల సమస్యలను సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడి యూనియన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. సోమవారం ఏపి ప్రభుత్వం అంగన్వాడిలపై ప్రయోగించిన ఎస్మా జీవో నెంబర్ 2ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మరిపెడ మండలకేంద్రంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ మాట్లాడుతూ డిసెంబర్ 12నుండి అంగన్వాడిలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా పోరాటాలు చేస్తుండగా వారి సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఏపి అంగన్వాడి ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అంగన్వాడిల సమస్యలు పరిష్కరించకపోతే తెలంగాణలో కేసిఆర్‌కు పట్టిన గతే ఆంధ్రాలో జగన్‌కు పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట జ్యోతి, రమాదేవి, స్వర్ణ, పుష్ప, మంగమ్మ, టి.స్వర్ణ, కల, శివకుమారి, ఉమారాణి, కవిత, మంగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ ఆధ్వర్యంలో వికాసిత్ భారత్‌సంకల్పయాత్ర



మహబూబాబాద్,జనవరి8,ప్రభాతవార్త

వికాసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష, డాక్టర్ పి.పూర్ణిమలు జిల్లాలోని తొర్రూరు శివారు దుబ్బతండా, నెల్లికుదురు శివారు రత్తిరామ్‌తండా, కంబాపల్లి శివారు సంద్రలగూడెం, కురవి శివారు కొర్లకుంటతండాలను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ అబ్బా కార్డు క్రియేషన్, అసంక్రమిత వ్యాదులు, అధిక రక్తపోటు, షుగర్‌వ్యాది, క్యాన్సర్ నిర్ధారణ, సికిల్‌సెల్ ఎనిమియా నిర్ధారణ పరీక్షలు, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు వారికి టీకాలు ఇప్పించుటపై అవగాహన కల్పించారు. ప్రజలు వైద్య ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్, స్టేట్ హెల్త్ వెల్నెస్ సెంటర్ కన్సల్టెంట్ శ్రీధర్, నాగేశ్వర్‌రావు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ మౌనిక, విరాజిత, కృష్ణార్జునరావు, విజయ్‌కుమార్, వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిఓ రుక్మొద్దిన్, కెవి రాజు, గీత, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన నాగమణి

గార్ల, జనవరి8 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతాపార్టి అద్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని బిజెపి మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు వద్ది రామచంద్రరావుతో కలిసి సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రబిజెపి కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు, పూలమాలలో ఘనంగా సన్మానించి నూతనసంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు రానున్న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా పార్లమెంటు పరిధిలోని సమస్యలను వివరించి, పార్టి బలోపేతానికి తీసుకుంటున్న చర్యల గూర్చి వివరించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో బయ్యారం మండల అద్యక్షులు ఈసం వెంకటేశ్వర్లు, అల్లిగూడెం బూత్ అద్యక్షులు వీరన్న, కోర్స నరేష్, తదితరులు వారి వెంట ఉన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## విద్యార్థులు సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



మహబూబాబాద్ రూరల్,జనవరి8,ప్రభాతవార్త

విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి సమాజంపట్ల అవగాహన పెంపొందించుకోవాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ దాసరి మధు అన్నారు. సోమవారం స్మార్ట్ లివింగ్ ప్రొగ్రాంలో భాగంగా జై భారత్ జై కిసాన్ అనే కార్యక్రమంలో భాగంగా పంటపొలాల్లో క్షేత్రపర్యటన చేసి రైతులు పడే కష్టాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీచైతన్య మేనేజ్‌మెంట్ స్మార్ట్ లివింగ్ ప్రొగ్రాం ద్వారా ప్రతి మాసంలో ఒక కార్యక్రమాన్ని తీసుకొని సామాజిక స్పృహను విద్యార్థులలో నెలకొల్పడంలో భాగంగా జైభారత్ జైకిసాన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులలో ఇటువంటి అవగాహన కార్యక్రమం చేపట్టడం ద్వారా సామాజిక బాధ్యతను గుర్తించే విధంగా శ్రీచైతన్య యాజమాన్యం ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ లక్ష్మినారాయణ, ఎవో సుధాకర్, స్మార్ట్‌లివింగ్ ప్రొగ్రాం ఇంచార్జ్ శ్రీకాంత్, ఉపాద్యాయబృందం, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసమే అయోద్యరామయ్య అక్షితలు



మరిపెడ,జనవరి8,ప్రభాతవర్త

లోక కళ్యాణం కోసమే అయోద్యరామయ్య అక్షింతలు ఇంటింటా వితరణ చేస్తున్నామని మరిపెడ పద్మశాలిసంఘం నాయకులు తెలిపారు. సోమవారం ఆరు మాట్లాడుతూ ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా అయోద్యరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం ఈ నెల 1 నుండి 15వరకు వితరణ చేస్తున్నామన్నారు. అక్షింతలు ఇంటింటికి తీసుకొచ్చిన సందర్భంగా మంగళహరతితో ముందుగా కొన్ని అక్షింతలు సేకరించి వాటిలో అయోద్యరాముని అక్షింతలు కలుపుకొని శుభకార్యాలకు వాడుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజల 500సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా ఇంటిలో ఐదు దీపాలకు పైగా వెలిగించి దీపావళి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలిసంఘం నాయకులు లింగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వీరస్వామి, రమేష్, వెంకన్న, వీరన్న, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రారంభం

కురవి,జనవరి8,ప్రభాతవార్త

మండలంలోని నేరడ గ్రామంలో ఎంపిపి నిధుల నుండి మంజూరైన రూ.5లక్షల నిధులతో సైడ్ కాలువ పనులను ఎంపిపి గుగులోతు పద్మావతి రవినాయక్ సోమవారం ప్రారంభించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, కాకులబోడు తండా సర్పంచ్ కౌసల్య, బిఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు రవినాయక్, రవీందర్, కృష్ణరెడ్డి, వార్డు సభ్యులు మట్టి ఉపేందర్, భూక్య వెంకట్, దన్‌రాజ్, వెంకన్న, అలీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

-------

# వాసవిక్లబ్ మండల అధ్యక్షునిగా మోహన్‌రావు

పెద్దవంగర,జనవరి 8,ప్రభాతవార్త

పెద్దవంగర మండల వాసవిక్లబ్ నూతన కమిటిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎన్నుకున్నారు. పెద్దవంగర వాసవిక్లబ్ అధ్యక్షునిగా మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ సంపత్, కోశాధికారిగా జూలూరు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికకాగా ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మోహన్‌రావు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ ఎన్నికతో మాపై మరింత బాధ్యత పెరిగిందని వాసవిక్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.




కార్యవర్గ సభ్యులుగా గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, మంచినీళ్ల వెంకన్న, చకినాల వెంకటేశ్వర్లు, కమటాల వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు మంచినీళ్ల నవీన్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, బుద్ధ వెంకన్న, సోమన్న, రాము, ప్రభాకర్, తదితరులను మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

పాలకుర్తి, జనవరి 8 ప్రభాతవార్త :




పాలకుర్తి మండలకేంద్రంలో సావిత్రిబాయి పూలేజయంతి ఉత్సవాల సందర్భంగా మహిళా ప్రధానోపాధ్యాయురాళ్లను టీఎస్ యుటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, టీఎస్ యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ నర్సయ్య మాట్లాడుతూ సంఘ సంస్కర్త ఉపాధ్యాయురాలు, రచయిత అయినటువంటి పూలేను ఆదర్శంగా తీసుకుని బహుముకంగా తమ సేవలను విద్యారంగానికి వినియోగిస్తున్న మహిళ ఉపాధ్యాయురాళ్లను గౌరవించడం హర్షించదగిన విషయమన్నారు. మనందరం సంఘ అభివృద్ధికి మనవంతు కృషి చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో చిక్కుడు శ్రీనివాస్, వీరమల్ల బాబయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు తోట వెంకట్, మహిళా సభ్యులు విజయరానఇ, సునీత, తమ్మి మధు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్‌వైరు దొంగిలించిన దుండగులు

తరిగొప్పుల, జనవరి 8 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో కావటి పోశయ్య ఎస్ఎస్ నంబర్ 42లోని వ్యవసాయ బావివద్దగల 25కెవి విద్యుత్ నియంత్రిక లోని రాగివైరును దొంగలు ఎత్తుకెళ్లినట్లు విద్యుత్‌శాఖ ఏఈ నాగేందర్ తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ ప్రవహిస్తున్న ట్రాన్స్ ఫార్మర్‌ను చాకచక్యంగా కిందపడవేసి కాపర్ వైరు దొంగిలించినట్లు, దాని విలువ సుమారు 20వేల నుంచి 30వేల వరకు ఉంటుందని తెలిపారు. దీంతో రైతుల పంట పొలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, ఈ సంఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా సమాచారం తెలిస్తే తమకు చేరవేయాలని తెలిపారు.



## వృత్తి నైపుణ్యాల పెంపుతోనే ఉద్యోగ అవకాశాలు

**-ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

**-పాలకుర్తిలో యువతకు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తాను**

**-ఏటా 15 వేల మందికి ఉద్యోగాలు**

**-ఝాన్సీ రాజేందర్ రెడ్డిల స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చాను**

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

తొర్రూరు,జనవరి 08,ప్రభాతవార్త,

యువత నైపుణ్యాలు పెంపొందించుకుంటే ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సాధించవచ్చని డోర్నకల్ ఎమ్యెల్యే,ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ తెలిపారు.మండలంలోని గుర్తురు గ్రామంలో 70 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (హెచ్ జే ఆర్ ఎస్ డీసీ)కు సోమవారం భూమి పూజ కార్యక్రమం అందగరంగ వైభవంగా జరిగింది.డాక్టర్ రాజేందర్ రెడ్డి-ఝాన్సీ రెడ్డి దంపతులు,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రాజా రామ్మోహన్ రెడ్డిలు నైపుణ్య శిక్షణ కేంద్రంకు భూమి పూజ చేశారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి,మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు లతో కలిసి ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ నైపుణ్య శిక్షణ కేంద్రంలో10 రంగాలకు సంబంధించిన 45 విభాగాల్ల శిక్షణ అందించనున్నారు.ఒక్కో బ్యాచ్ లో 3000 మంది నిరుద్యోగ యువత ఆయా అంశాల్లో శిక్షణ పొందనున్నారు.అనంతరం నిర్వహించిన సభలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరు ఎదో ఒక పని చేయాలన్నారు.ఉద్యోగం రాలేదని,ఏ పని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు.కాలం చెల్లిన కోర్సులతో యువత సమయాన్ని,విద్యను వృథా చేయకుండా ఆధనాతన కోర్సుల్లో శిక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు.యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించడానికి డాక్టర్ రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి దంపతులు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.దీనికి అనుగుణంగా గుర్తురు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసిన వెంటే ఉద్యోగం,ఉపాధి పొందేలా,సొంతంగా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని ఎదగడానికి అవసరమైన కోర్సులను రూపొందించారని గుర్తు చేశారు.ప్రపంచంతో పోటీపడే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు అందిపుచ్చుకోవాలని సూచించారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున విద్య,వైద్యం,ఉపాధి కల్పనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.పాలకుర్తి ఎమోమల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డిల స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని,వారి నుంచే సేవాభావం అలవర్చురున్నానని తెలిపారు. వారు అమెరికాలో ఉన్నా వారి మనస్సు ఎప్పుడు పాలకుర్తి నియోజకవర్గం పైనే ఉంటుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని యువతను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేయడమే ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల లక్ష్యమని స్పష్ట చేశారు. జనగామ,వరంగల్ జిల్లాల అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఎర్రబెల్లి స్వర్ణ,దొమ్మటి సాంబయ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,వెన్నం శ్రీకాంత్ రెడ్డి, అనిల్, రామకృష్ణ,తిరుపతి రెడ్డి,లక్ష్మినారాయణ,నిరంజన్‌రెడ్డి,నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తెలంగాణ ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా సూర్యప్రకాష్

నర్సింహులపేట,జనవరి 8, ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ తెలంగాణ ఎండోమెంట్ సెల్ కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన అన్నవజ్జల సూర్యప్రకాష్‌ను నియమించినట్లు బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.....డాక్టర్ లక్ష్మన్ రాజ్యసభ సభ్యులు,జాతీయ కార్యదర్శి ప్రేమెందర్‌రెడ్డి,ఎస్ రామచందర్‌రావు, ఎక్సు ఎమ్మెల్సీ ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఎండోమెంట్ కన్వీనర్‌గా దేవాలయ అభివృద్ధికి నిరంతర కృషిచేస్తామన్నారు.



## మండల పాస్టర్ల కమిటీ ఎన్నిక

నర్సింహులపేట,జనవరి 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం మండల పాస్టర్ల సంఘం ఎన్నికను నిర్వహించారు. కాగ సంఘం అధ్యక్షులుగా గూడుపల్లి రాజేష్, ఉపాధ్యక్షులుగా బొళ్ళ ప్రభుదాస్, జనరల్ కార్యదర్శిగా గట్టు మోషే,ట్రెజరర్‌గా గోడ బాబురావు,జాయింట్ కార్యదర్శిగా చాటు వీరన్న,కమిటీ సభ్యులుగా సతీష్,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట,జనవరి 8, ప్రభాతవార్త

ఆగ్రోస్ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ అగ్రోస్ ఎండి రాములు అన్నారు. సోమవారం మండలానికి చెందిన ఆగ్రోస్ నిర్వాహకులు9 వేముల నర్సింహారెడ్డి,యాకయ్యలు ఎండి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... .ప్రభుత్వం ఆగ్రోస్ కేంద్రాల ద్వార రైతులకు అన్ని రకాల వితనఆనలు అందచేయడం జరుగుతున్నందున రైతులు వినియోగించుకోవాలని సూచించారు.



# ట్రెజరీ నిర్వహణ విధానాలు పునరుద్ధరించాలి

**గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త**

ప్రభుత్వ పరంగా జరిపే ఆర్థిక లావాదేవీలన్నీ గతంలో మాదిరిగానే ట్రెజరీ కార్యాలయాల ద్వారా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, గూడూరు ఎస్టీఓ మహ్మద్ రఫీ తెలిపారు. ఈమేరకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో తమ సంఘం ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రిని కలిసి తమ



సమస్యలు వివరించినట్లు ఆయన గూడూరులో సోమవారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ తెలిపారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి జమ, ఖర్చుల లావాదేవీలన్నీ ఫైనాన్స్ శాఖ ప్రమేయం లేకుండా నేరుగా ట్రెజరీల ద్వారానే జరిగే విధంగా ట్రెజరీ అధికారుల పవర్స్ పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కోరినట్లు తెలిపారు. డిప్యూటీ సిఎంను కలిసిన వారిలో సంఘం ఉమ్మడిజిల్లా ప్రతినిధులు యూ.జ్యోతి, సదానందం, శేఖర్, శ్రీనివాస్‌కుమార్, రామకృష్ణ తదితరులు ఉన్నట్లు మహ్మద్ రఫీ తెలిపారు.

# ఉత్సాహంగా అయోధ్య అక్షితల పంపిణీ



**గూడూరు, జనవరి 8, ప్రభాతవార్త**

అయోధ్య రాముడి పూజిత అక్షితలను సోమవారం స్థానిక శ్రీరామ భక్తులు పట్టణంలో ఇంటింటికి పంపిణి చేసారు. స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో ఉన్న అక్షితలను మహిళా భక్తులతో సహా పలు బృందాలుగా ఏర్పడిన రామభక్తులు, హనుమాన్ భక్త మండలి సభ్యులు గూడూరు, గొల్లగూడెం, చంద్రుగూడెం ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి మంగళహారుతుల మధ్య అక్షితలను అందజేసారు. రామనామాన్ని జపిస్తూ, రామనామ సంకీర్తనలతో కూడిన మైకు మోతలతో వాడవాడ తిరిగిన భక్తులు సందడి చేసారు. అక్షితల పంపిణి సందర్భంగా కొందరు పూనకాలతో కూడా ఊగిపోయారు. ఇదిలా ఉండగా మండలంలోని పొనుగోడు, వెంగంపేట, ఏపూరు, నాయకపల్లి తదితర గ్రామాల్లో కూడా శ్రీరాముడి పూజిత అక్షితల పంపిణి సందడి కొనసాగింది.

# హంగర్ రిలీఫ్ కార్యక్రమం సంతోషకరం

**కేసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త**

లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలో హంగర్ రిలీఫ్ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన విషయమని మండలంలోని అమీనాపురం సర్పంచ్ పురం రాజమణిరమేష్ అన్నారు. కేసముద్రం లయన్స్‌క్లబ్‌శాఖ ఆధ్వర్యంలో వారం రోజులుగా మండలంలో నిర్వహిస్తున్న హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అమీనాపురం వీర బ్రహ్మేంద్రస్వామి సెంటర్‌లో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు బెజ్జం ప్రేమ్‌కుమార్, పరాంకుశం శ్రీహరి, ఎర్నం శ్రీరాములు, చింత కరుణాకర్,



మడిపెద్ది వెంకటేష్‌లు పాల్గొనగా అన్నదాతగా కార్యక్రమానికి సహకరించిన క్లబ్ సభ్యుడు మంచన సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయికి క్రీడలకు ఎంపికైన యశ్వంత్



**కేసముద్రంరూరల్, జనవరి8, ప్రభాతవార్త**

గత నెల 18నుండి 20వరకు జిల్లాలోని నెల్లికుదురులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17విభాగంలో తాంగ్ త పోటీల్లో ప్రతిభ కనబర్చిన మండంలోని తాళ్లపూసపల్లి జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన శాల్వ యశ్వంత్ జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్.ఎం కనకయ్య సోమవారం తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబర్చి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకరావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండి.నసిరుద్దిన్, స్కూల్‌స్టాఫ్ నరేష్ కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, జావిద్, కుమార్‌స్వామి, భార్గవి, రమేష్, షాహిం, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఇతని ఎంపిక పట్ల సర్పంచ్ విజిత, రవిచందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సుధాకర్, నాల్ల రమేష్, కాలేరు మల్లయ్య, కొమురయ్య, గొర్రె వెంకన్న, రాజేందర్, శ్రావణ్, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంపిపి



**గంగారం, జనవరి 8, ప్రభాతవార్త**

మానుకోట జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌ను గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. నూతనంగా జిల్లా కలెక్టర్‌గా భాధ్యతలను చేపట్టిన అద్వైత్‌కుమార్‌సింగ్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




## పాఠశాలలో వాటర్ ఫ్రీజర్ ఏర్పాటు

**కేసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త**



కేసముద్రం స్టేషన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పట్టణానికి చెందిన అంబటి లక్ష్మమ్మ (ఎఎల్ మల్లయ్య జ్ఞాపకార్థం) ఆధ్వర్యంలో వాటర్ ఫ్రీజర్ ఏర్పాటు చేసారు. కాగా ఈ నూతన వాటర్ ఫ్రీజర్‌ను మానుకోట ఎఎస్‌పి జోగుల చెన్నయ్య చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. పేద విద్యార్థులను ధృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన సౌకర్యాలను పాఠశాలల్లో ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధన కొరకు కష్టపడి చదవాలని, సూక్ష్మ ధృష్టితో ప్రతి అంశాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు తాను పారితోషికాలు అందజేస్తానని ఎఎస్‌పి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బి రాజు, దాతలు లక్ష్మమ్మసుధాకర్, సంతోష్, కృష్ణవేణి, సర్పంచ్ భట్టు శ్రీను, ఎస్‌ఎంసి చైర్మన్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## 'వార్త' క్యాలండర్లు ఆవిష్కరించిన పోలీసు అధికారులు



**గూడూరు/కేసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త**

'వార్త' జాతీయ తెలుగు దినపత్రికకు సంబంధించి రూపొందించిన 2024 నూతన సంవత్సరపు క్యాలండర్లను గూడూరు, కేసముద్రం మండలాల్లో సోమవారం పోలీసు అధికారులు ఆవిష్కరించారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో మహబూబాబాద్ రూరల్ సిఐ రమేష్‌నాయక్, ఎస్ఐ వంశీధర్‌లు, గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐలు రాణాప్రతాప్, ప్రవల్లికలు 'వార్త' క్యాలండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 'వార్త' యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు ఆర్‌సి ఇంచార్జి ఎం సత్యనారాయణ, కేసముద్రం రిపోర్టర్ ఎ సత్యనారాయణ పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేత

**గంగారం, జనవరి 8, ప్రభాతవార్త**



మండలంలోని కోమట్లగూడెం కోదండ రామాలయ సేవా సమితి తమ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మరొకరికి సాయమందించింది. అదే గ్రామానికి చెందిన దివ్యాంగుడు కొండూరు సురేష్‌కు సోమవారం కోదండరామాలయ సేవా సమితి పక్షాన చైర్మన్ సైప సురేష్ ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్‌ను అందజేసారు. కొండూరు సురేష్ తన దైనందిన జీవితాన్ని ఇబ్బంది లేకుండా గడిపేందుకు ఉపయోగపడే విధంగా ఈ బ్యాటరీ సైకిల్ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు అయోధ్య అక్షింతలు అందజేసిన డిహెచ్‌పి ప్రతినిధులు

**-వేదమంత్రాలతో కలెక్టర్‌కు శ్రీరాముని చిత్రపటం అందజేత**
**-మానవాళికి ఆదర్శప్రాయుడు శ్రీరాముడు**
**-డిహెచ్‌పి కార్యనిర్వాక్ చిట్టిబాబు**

మహబూబాబాద్,జనవరి8,(ప్రభాతవార్త)



అయోధ్యరాముని అక్షింతలను దళిత హిందు పరిషత్ ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ కుమార్‌ను కలిసి అందజేశారు. మహిళలు శిరస్సున కలశంలో రామయ్య అక్షింతలను కలెక్టరేట్‌కు తీసుకొచ్చిన వెంటనే కలెక్టర్ కార్యాలయానికి సాదరంగా ఆహ్వానించారు. వేద మంత్రాలతో కలెక్టర్‌కు ఆశీర్వచనం అందజేసి అనంతరం రాముడి చిత్రపటాన్ని బహూకరించి రామ జన్మభూమి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం డిహెచ్‌పి కార్యనిర్వాక్ చిట్టిబాబు మాట్లాడుతూ హిందువులకు శ్రీరాముడు ఆదర్శ ప్రాయుడని సత్యం, ధర్మపాలన అనుసరించిన శ్రీరామ చంద్రుడు సమస్త మానవాళికి భగవత్ స్వరూపుడన్నారు. 500సంవత్సరాల నుండి భారతీయులు ఎదురుచూస్తున్న శ్రీరామ మందిరంలో ఈ నెల 22న విగ్రహప్రతిష్టాపన జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ రామ మందిరం ప్రారంభం సందర్భంగా పూజలు చేసిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేస్తుందన్నారు. అదే రోజున ప్రతి ఒక్కరు ఐదు దీపాలను వెలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో దరంసోత్ నారాయణసింగ్, డిహెచ్‌పి జిల్లా అధ్యక్షురాలు లింగంపెల్లి సుగుణ, లక్ష్మి, సత్యంగ్ అధ్యక్షురాలు ఐరుకుల్ల ఉదయ, భారతమ్మ, శంతన్‌రామరాజు, ఉపేంద్రమ్మ, అరుణ, రాము, పూజ పాల్గొన్నారు.

# జాతరకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి



వస్తున్నారని, ఇసుక లారీలు, నిమిషానికి 100 వంతున వేలాది లారీలు అధిక వేగంతో హద్దు అదుపు లేకుండా పోతున్నాయని అన్నారు. మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల నుండి ఇసుకను తరలిస్తూ కాంట్రాక్టర్లు లారీలను పంపిస్తున్నందున అధికారులు కూడా వారికి వంత పాడకుండా లారీలను అదుపు చేయాలన్నారు. ఈ క్రమంలో మేడారం జాతర భక్తులు హన్మకొండ నుండి పస్ర మీదుగా, నార్లాపురం ద్వారా మేడారం చేరుకుంటున్నారు. అదేవిధంగా భద్రాచలం జిల్లా నుండి ఏటూరునాగారం మీదుగా తాడ్వాయి ద్వారా మేడారం చేరుకుంటున్నారు. ఇసుక లారీలు అతి వేగంగా వెల్లడం వల్ల పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు మేడారం చేరుకోకుండా అడ్డు పడుతున్నాయని, అంతేకాకుండా గంటల తరబడి రోడ్డు మీద ఆగాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా లారీల వల్ల రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన సంఘటనలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని సూచించారు. రెవెన్యూ అధికారులతో సహకారంగా లారీలను అదుపు చేస్తే బాగుంటుంని అన్నారు.



# బాధితులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

(ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి)

శాంతి భద్రతలకు సంబంధించి బాధితులు నిర్భయంగా తమ సమస్యలను పోలీసులకు ఫిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన 11మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అధికారులతో ఎస్పీ మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో పరిశీలించి పరిష్కరిస్తుందన్నారు.



బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారి పట్ల జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

# ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

(ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి)



ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని మీటింగ్ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణీలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

కురవి,జనవరి8,(ప్రభాతవార్త)



మండలకేంద్రంలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఆవిష్కరించారు. నిజాన్ని నిర్భయంగా ప్రచురించే వార్త యజమాన్యాన్ని, జిల్లా విలేఖరులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా అనంతరం మండల జర్నలిస్టులు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురవి వార్త విలేఖరి పెనుగొండ నాగేందర్, జర్నలిస్టులు సురేష్, సహదేవ్, రాజు, ప్రమోద్, వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, నారాయణ రాజేందర్ కుమార్, ఎర్ర నాగేశ్వర్‌రావు, రాము నాయక్, వీరభద్రం గౌడ్, చిన్నం గణేష్, ఆనందం పాల్గొన్నారు.

## గృహలక్ష్మికి పునాది, లబ్ధిదారులకు సమాధులా?

**-నిర్మాణాలు చేపట్టిన వారి ఆవేదన**
**-కలెక్టర్‌కు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నివేదిక**

పరకాల, జనవరి 8,(ప్రభాతవార్త)



గత బిఆర్ఎస్ వరకాల నియోజకవర్గానికి 1605 గృహలక్ష్మి ఇండ్లను మంజూరు చేసి ముగ్గులు పోసింది. ఈ క్రమంలో లబ్ధి దారులు ఇంటి నిర్మాణానికి పూను కున్నారు. కొందరు పునాది స్థాయిలో, మరికొందరు గోడల స్థాయి వరకు, ఇంకొందరు పిల్లర్లు స్లాబ్ లెవెల్ వరకు నిర్మించు కున్నారు. సోమవారం ఈ మేరకు నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరకాల రూరల్ నడికూడ దామెర ఆత్మకూర్ మండలాలకు చెందిన ప్రజాప్రతి నిధులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తమరి చేతుల మీదుగా లబ్ధిదారుల మంజూరి పత్రాలు తీసుకున్నారని పెర్కొన్నారు. గృహలక్ష్మి పథకాలు లబ్ధిదారు లమైన తమకు సమాధులుగా మారేలా గృహలక్ష్మి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు నివేదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, నియోజక వర్గంలోని ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను తనిఖీచేసిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి



కంప్యూటరీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాల కార్యక్రమం డిసెంబరు 28నుంచి జనవరి 6వరకు నిర్వహించిన దరఖాస్తుల వివరాలను అభ్యర్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకోసం దరఖాస్తు చేసుకున్న డాటాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా స్పష్టమైన సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సిబ్బందిని నియమించామని, వారి ద్వారా అట్టి డాటాను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ, ఏబీవీ డిగ్రీ కాలేజీలలో జరుగుతున్న కంప్యూటరీకరణ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బందికి తగిన సూచనలు జారీచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ప్రజాపాలన ప్రత్యేక అధికారులు వినోద్‌కుమార్, రోజారాణి, కేఆర్.లత, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా కంప్యూటరీకరణ చేయాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి, హనుమకొండ : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎనిమిది రోజుల పాటు ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పకడ్బందీగా కంప్యూటరీకరణ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను సోమవారం కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. జిల్లాలోని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను కంప్యూటరీకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. దరఖాస్తులదారుల వివరాలు ఎలాంటి తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.